తెలుగు దినపత్రిక

సిరి

People's Voice వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

17-07-2026

శుక్రవారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 159

PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–



జెన్కోలో ఆరు నెలల పాటు సమ్మె నిషేధం!

- ఉత్తర్వులు జారీ చేసిన టీజీ జెన్కో డైరెక్టర్
- యాదాద్రి ప్రైవేటీకరణపై వేడెక్కిన రాజకీయం
- టెండర్ గడువు పొడిగింపు.. నిరసనల మధ్య సర్కారు కఠిన నిర్ణయం
- కోల్, యాష్ హ్యాండ్లింగ్ పనుల ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న పవర్ జాక్

హైదరాబాద్, జూలై 16 (సిరి న్యూస్):

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్)లో కోల్, యాష్ హ్యాండ్లింగ్ పనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలన్న ప్రభుత్వ



అన్నివర్గాలను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని, కేవలం సగం పదవీకాలం పూర్తికాకముందే తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిగతా 2వ పేజీలో..

గోల్కొండలో ఘనంగా బోనాల జాతర ప్రారంభం

- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు
- ప్రభుత్వ తరపున తొలి బంగారు బోనం సమర్పణ
- ఆలయ అభివృద్ధికి రూ.11 లక్షల చెక్కు అందజేత
- పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో భక్తి పారవశ్యం

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్

భాగ్యనగర సంస్కృతికి ప్రతీకగా నిలిచే గోల్కొండ కోటలో ఆషాఢ మాస బోనాల జాతర గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. లంగర్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై శ్రీ గోల్కొండ జగదాంబికా మహంకాళి ఎల్లమ్మ అమ్మవారికి ప్రభుత్వ తరపున పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి కొండా సురేఖకు సంప్రదాయబద్ధంగా బోనం అందించడం విశేష ఆకర్షణగా నిలిచింది. అనంతరం

మిగతా 2వ పేజీలో..



బోనాల జాతర.. ప్రజలకు బీజేపీ శుభాకాంక్షలు

2

సామాజిక ఐక్యతకు ప్రతీకగా బోనాల పండుగ: సీఎం

2





ప్రాణహితకు మళ్లీ ప్రాణం

- సీతారామ, సీతమ్మసాగర్, దేవాదుల కాంగ్రెస్ హయాంలోనే పూర్తి
- ఖమ్మం ఉమ్మడి జిల్లాకు గోదావరి జలాలే లక్ష్యం
- అన్ని అడ్డంకులను తొలగించి యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం
- మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

3



గోదావరి జలాలపై ప్రత్యేక ప్రణాళిక

3

- చివరి ఆయకట్టుకూ నీరందించడమే లక్ష్యం
- ప్రజా ప్రభుత్వంలో పైసా వృథా కాకుండా 'సీతారామ' పూర్తి
- సీతారామపై క్షేత్రస్థాయి సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

క్రీడల అభివృద్ధికి పెద్దపీట..

- తెలంగాణలో ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీ: సీఎం రేవంత్ రెడ్డి
- టీజీ20 విజేత హైదరాబాద్ ఈఛాంపియన్స్ జట్టుకు నగదు ప్రోత్సాహకాలు
- క్రీడాకారులకు క్యాష్ రివార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు
- గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి
- గ్రామీణ క్రీడాకారులకు టీజీ20 మంచి వేదిక

2





కాంగ్రెస్‌లో భజన సంస్కృతికి బ్రేక్..

- పాలాభిషేకాలు, జేసీబీ గజమాలలకు నో
- పాలాభిషేకాలు, నీటి అభిషేకాలను నిషేధించిన టీపీసీసీ
- జేసీబీలు, బుల్డోజర్లతో భారీ గజమాలలకు ఆంక్షలు
- ఆహార వృథాకు బదులుగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచన
- ఆదేశాలు ఉల్లంఘిస్తే క్రమశిక్షణా చర్యల హెచ్చరిక

3

హోంవర్క్‌పై వివాదం.. టీచర్‌ను తొలగించిన పాఠశాల

- రెండో తరగతి విద్యార్థికి 'సూరా ఫాతిహా' హోంవర్క్ ఇవ్వడంపై వివాదం
- తల్లిదండ్రుల నిరసనతో టీచర్‌ను తొలగించిన యాజమాన్యం
- ఇతర మతాల విద్యార్థులకు 'దీనియాత్' బోధించబోమని వివరణ
- ఘటనపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందన

3



కల్మా చదవాల్సిన అవసరం లేదు

- సైదాబాద్ స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- మిగతా స్కూళ్లపై నిఘా పెంచాలి
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్

3

హిందూ విద్యార్థులకు బొట్టు తప్పనిసరి చేస్తాం

- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని ప్రకటన
- సైదాబాద్ పాఠశాల ఘటనపై కేంద్ర మంత్రి ఆగ్రహం
- పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్
- స్కూల్ వద్ద ఉద్రిక్తత.. భారీ పోలీసు బందోబస్తు

3

పాతబస్తీలో డ్రగ్స్ కలకలం..

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కుమారుడు సహా ముగ్గురి అరెస్ట్
- మంగళహాట్ పరిధిలో పోలీసుల ఆకస్మిక దాడులు
- 24 గ్రాముల హష్ ఆయిల్, 22 గ్రాముల గంజాయి స్వాధీనం
- మరో నలుగురు నిందితులు పరారీలో
- రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించిన పోలీసులు

2



20 నుంచి పార్లమెంట్ సమావేశాలు



2



విద్యుత్ వెలుగుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

- మంత్రి చొరవతో 90 శాతం కేంద్రాలకు ఉచిత విద్యుత్
- ఆరు నెలల్లోనే 9,800 కేంద్రాలకు సౌకర్యం
- భవిష్యత్ తరాలకు విద్యుత్ ఇవ్వని గత ప్రభుత్వం : మంత్రి సీతక్క

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్ :

రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చీకట్లు తొలగిపోతున్నాయి. చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేసే అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల

మిగతా 3వ పేజీలో..

సామాజిక ఐక్యతకు ప్రతీకగా బోనాల పండుగ: సీఎం రేవంత్ రెడ్డి

- బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ.20 కోట్లు కేటాయింపు
- భక్తులకు అన్ని సౌకర్యాలతో విస్తృత ఏర్పాట్లు
- 3 వేలకుపైగా ఆలయాల్లో ఆగస్టు మధ్య వరకు వేడుకలు
- భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు

పొందాలని పిలుపు

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వేలాది ఆలయాల్లో గురువారం ఘనంగా ప్రారంభమైన బోనాల జాతర భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతోందన్నారు.

బోనాల పండుగ తెలంగాణ సామాజిక ఐక్యతకు ప్రతీక అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. ఆలయాల వద్ద పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు వంటి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మహంకాళి అమ్మవారికి అంకితమైన ఈ బోనాల ఉత్సవాలను దేవాదాయ శాఖ పరిధిలోని 3 వేలకుపైగా ఆలయాల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆగస్టు మధ్య వరకు వివిధ ప్రాంతాల్లో ఈ వేడుకలు కొనసాగనున్నాయని పేర్కొంది.

భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ఏడాది పలు ఇతర మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా బోనాల ఉత్సవాలను విస్తృత స్థాయిలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాల్లో పాల్గొని మహంకాళి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

గోల్కొండలో ఘనంగా బోనాల జాతర ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ తరఫున తొలి బంగారు బోనాన్ని అమ్మవారికి సమర్పించారు. అలాగే ఆలయ అభివృద్ధి కోసం రూ.11 లక్షల విలువైన చెక్కును ఆలయ కమిటీకి అందజేశారు. ఉత్సవాల ప్రారంభంతో లంగర్ హౌస్ పరిసర ప్రాంతాలు భక్తి పారవశ్యంతో మార్మోగాయి. శివసత్తుల పూనకాలు, పోతురాజుల వీర విన్యాసాలు, డప్పు చప్పుళ్లు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలను తిలకించేందుకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గోల్కొండ కోటలో బోనాల జాతర ప్రారంభం కావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, శాంతిభద్రతల పరిరక్షణకు విస్తృత చర్యలు చేపట్టారు.

బోనాల జాతర.. ప్రజలకు బీజేపీ శుభాకాంక్షలు

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్ :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దం, గంగజమున తహజీబ్‌కు ప్రతీక అయిన చరిత్రాత్మక ఆషాఢ బోనాల జాతర ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల ఆత్మగా నిలిచే ఈ బోనాల పండుగ మన జానపద వైభవానికి, భక్తిశ్రద్ధలకు నిదర్శనమన్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి సమర్పించే తొలి బోనంతో ప్రారంభమై.. లష్కర్ మహంకాళి జాతర, పాత బస్తీ లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారి ఉత్సవాల వరకు సాగే ఈ సంబురం యావత్ తెలంగాణకు ఒక సరికొత్త పండుగ వాతావరణాన్ని, ఉత్తేజాన్ని తీసుకువస్తుందని తెలిపారు. ఆ అమ్మవారి చల్లని చూపుతో రాష్ట్రంలోని అన్నదాతలు, శ్రామికులు, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, మన రాష్ట్రం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని ఆ జగన్మాతను మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ప్రజలందరూ ఈ జాతరను భక్తిశ్రద్ధలతో, అత్యంత సంతోషంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.



కాంగ్రెస్‌లో భజన సంస్కృతికి బ్రేక్..

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో భజన సంస్కృతికి, ఆడంబరాలకు అడ్డుకట్ట వేస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యక్రమాల్లో నేతలకు పాలాభిషేకాలు చేయడం, జేసీబీలు, బుల్డోజర్లు వంటి భారీ యంత్రాలతో గజమాలలు వేయడాన్ని పూర్తిగా నిషేధిస్తూ అధికారిక సర్క్యులర్ జారీ చేసింది. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వస్తాయని, పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది.

టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంతకంతో విడుదలైన సర్క్యులర్ ప్రకారం, తెలంగాణ ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నైతిక విలువలకు అనుగుణంగా ఆహార పదార్థాలను వృథా చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొంటూ, పార్టీ నిర్వహించే ఏ కార్యక్రమంలోనూ పాలతో లేదా నీటితో అభిషేకాలు చేయరాదని స్పష్టం చేశారు. సమాజంలో ఇప్పటికీ అనేక మంది పోషకాహార లోపంతో బాధపడుతున్న నేపథ్యంలో పాలను వృథా చేయడం సమంజసం కాదని టీపీసీసీ అభిప్రాయపడింది. పాలాభిషేకాల వంటి కార్యక్రమాలకు బదులుగా పేదలకు, అవసరమైన వారికి ఆహార పదార్థాలు పంపిణీ చేయడం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించింది. ఇటీవల రాజకీయ సభల్లో జేసీబీలు, బుల్డోజర్లు, క్రేన్లతో భారీ గజమాలలు వేయడం పెరుగుతున్న నేపథ్యంలో వాటిపైనా టీపీసీసీ ఆంక్షలు విధించింది. ఈ తరహా ప్రదర్శనలు పార్టీ సంస్కృతికి విరుద్ధమని పేర్కొంటూ, ఇకపై అలాంటి కార్యక్రమాలకు అనుమతి ఉండదని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించి నేతలకు జేసీబీలు, క్రేన్ల ద్వారా గజమాలలు వేయడం లేదా పాలాభిషేకాలు నిర్వహించిన వారిపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని టీపీసీసీ హెచ్చరించింది. ఈ సర్క్యులర్‌ను రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు పంపిస్తూ క్షేత్రస్థాయిలో నిబంధనలు కచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని ఆదేశించింది.

పాతబస్తీలో డ్రగ్స్ కలకలం..

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్

హైదరాబాద్ పాతబస్తీలో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. మంగళహాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, హాష్ ఆయిల్ కొనుగోలు చేస్తున్న వారిపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో మాజీ కలెక్టర్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్ రామిరెడ్డి కుమారుడు భరత్ రాజ్ రెడ్డి కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పురానాపూల్ పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల కొనుగోలు కోసం మొత్తం ఏడుగురు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అయితే పోలీసుల రాకను గమనించిన నలుగురు అక్కడి నుంచి పరారయ్యారు. భరత్ రాజ్ రెడ్డి, అభిషేక్, బొట్టు యూనిత్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి 24 గ్రాముల హాష్ ఆయిల్ సాచెట్లు, 22 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో సోనీ, వంశీ, మనోజ్, తుల్జాసింగ్ అనే మరో నలుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన ముగ్గురికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కౌన్సెలింగ్ కోసం రిహాబిలిటేషన్ సెంటర్‌కు తరలించారు. ఈ ఘటనపై మంగళహాట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ బ్యూరోను మరింత బలోపేతం చేసింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిఘా వ్యవస్థల సహాయంతో డ్రగ్స్ విక్రయించే వారితో పాటు కొనుగోలు చేసే వారిపైనా ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా మొదటిసారి డ్రగ్స్ వినియోగిస్తున్న వారిని రిహాబిలిటేషన్ సెంటర్లకు తరలించి కౌన్సెలింగ్ అందిస్తూ, మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నారు. డ్రగ్స్ కేసుల్లో ఎంతటి ప్రముఖులు ఉన్నా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పోలీసు శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, హైదరాబాద్‌లోని ధూల్‌పేట్, మంగళహాట్, పాతబస్తీతో పాటు ఐటీ కారిడార్ ప్రాంతాల్లో కూడా పోలీసులు నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. గంజాయి, హాష్ ఆయిల్, ఎండీఎంఏ వంటి మాదకద్రవ్యాల సరఫరా నెట్‌వర్క్‌లపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు ముమ్మరం చేశారు.

అన్నివర్గాలను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిన మోసకారి ప్రభుత్వంగా కాంగ్రెస్ మారిందని, అందుకే సమాజంలోని ప్రతి వర్గం ఆ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆయన విమర్శించారు. ఈరోజు పార్టీ నేతలతో పాటు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

ఆడబిడ్డల నుంచి అన్నదాతల వరకు, విద్యార్థుల నుంచి నిరుద్యోగ యువత వరకు ఏ ఒక్కరికీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, అవినీతి, స్కామ్‌లు, అక్రమాలు, అరాచకాలనే పాలనగా మార్చుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు, అనుసరిస్తున్న విధానాలు, సాగిస్తున్న పాలన ప్రజా కంటకంగా మారాయని విమర్శించారు. స్వయంగా ముఖ్యమంత్రి చేయించుకున్న సర్వేలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన ప్రజా వ్యతిరేకత వ్యక్తమైందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలం ముగిసిపోతుందనే విషయం స్పష్టమవుతున్న నేపథ్యంలోనే ముఖ్యమంత్రి అడ్డగోలుగా మాట్లాడుతూ తన అక్కసును వెళ్లగక్కుతున్నారని అన్నారు. రైతులు సాగునీటి కోసం అడుగుతుంటే, వారికి భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి "రక్తం పారిస్తా" అన్నట్లుగా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు. ఒకవైపు రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో, కరువు అంచున ఉండగా, ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలందరిలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించాయని పేర్కొన్నారు. చివరకు రైతులు కూడా "మా రక్తాన్ని తీసుకోండి... కానీ మా పొలాలకు నీళ్లు ఇవ్వండి" అని డిమాండ్ చేసే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. యువత, నిరుద్యోగుల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ పేరిట భారీ మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత ఎప్పటికప్పుడు ఆ మోసాన్ని ఎండగడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన డిక్లరేషన్లలోని హామీల అమలు వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ వరుసగా సభలు నిర్వహిస్తోందని తెలిపారు. వరంగల్ రైతు సభ అనంతరం, ఈ నెల 18న సరూర్‌నగర్ స్టేడియంలో యువత, విద్యార్థులతో భారీ యువజన సదస్సు నిర్వహించి కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ వైఫల్యాలను ప్రజల ముందుంచనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. ఈ సదస్సు ఏర్పాట్లపై నగరానికి చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో కేటీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. యువజన సభకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించే అవకాశం ఉందని, అలాంటి ప్రయత్నాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్‌తోపాటు పరిసర అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కూడా భారీ సంఖ్యలో యువత స్వచ్ఛందంగా సభకు తరలివస్తారని సీనియర్ నాయకులు కేటీఆర్‌కు వివరించారు.

ఆత్మహత్య చేసుకున్న పోక్సో కేసు నిందితుడు

కామారెడ్డి, జూలై 16, సిరి న్యూస్ :

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం చింతామన్‌పల్లి గ్రామంలో యువకుడి ఆత్మహత్య కలకలం రేపింది. రంగబోయిన సందీప్ (23) గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గతంలో పోక్సో కేసులో నిందితుడైన ఇతను ఇటీవలే జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చాడు. అప్పటి నుంచి బాలిక తల్లిదండ్రులు తనను తరచూ వేధిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారనే ఆందోళనలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తీవ్ర మనస్తాపానికి గురై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గ్రామ శివారులో సందీప్ మృతదేహం వేలాడుతుండటం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పరిశీలించారు. బాలిక కుటుంబ సభ్యుల నుంచి బెదిరింపులు వస్తున్నాయని సందీప్ తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణం వల్లే తమ కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దోమకొండ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.



క్రీడల అభివృద్ధికి పెద్దపీట..

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్



తెలంగాణలో క్రీడా రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.

ఇటీవల విజయవంతంగా ముగిసిన సీజన్ 1 టీజీ20 క్రికెట్ లీగ్‌లో విజేతగా నిలిచిన హైదరాబాద్ ఈఛాంపియన్స్ జట్టు సభ్యులు గురువారం ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులను అభినందించిన ముఖ్యమంత్రి వారికి నగదు ప్రోత్సాహకాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, రాష్ట్రంలో క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీని రూపొందించి అమలు చేస్తున్నామని, స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. గతంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు హైదరాబాద్ వేదికగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు.

గ్రామీణ ప్రాంతాల యువ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు టీజీ20 క్రికెట్ లీగ్ మంచి అవకాశంగా మారిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన హైదరాబాద్ ఈఛాంపియన్స్ జట్టు సభ్యులను అభినందిస్తూ, భవిష్యత్తులో దేశానికి కీర్తి తీసుకువచ్చే క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యంపై పూర్తి దృష్టి, క్రమశిక్షణ, అంకితభావం అవసరమని ముఖ్యమంత్రి సూచించారు. తాము ఎంచుకున్న రంగాన్ని గౌరవిస్తూ నిరంతరం శ్రమిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈనాడు సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ కిరణ్, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

జెన్కోలో ఆరు నెలల పాటు

సమ్మె నిషేధం!

మొదటిపేజీ తరువాయి

నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు భగ్గుమంటున్నాయి. ఈ క్రమంలోనే సంస్థలో రాబోయే ఆరు నెలల పాటు సమ్మెను నిషేధిస్తూ తెలంగాణ జెన్కో డైరెక్టర్ (హెచ్ఆర్) ఎస్వీ కుమార రాజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిషేధం ఈ నెల 27 నుంచి అమలులోకి రానుంది. వైటీపీఎస్ నిర్వహణను ప్రైవేటుకు అప్పగిస్తే ప్రభుత్వానికి రూ. 225 కోట్ల భారం పడుతుందని, అదే పనిని జెన్కో ఉద్యోగులతో చేయిస్తే రూ. 60 కోట్లు ఆదా అవుతుందని అధికారులు ఇప్పటికే లెక్కలతో సహా వివరించారు. అయినప్పటికీ, ప్రభుత్వం మొండిగా టెండర్లు పిలవడం వెనుక ఆంతర్యమేమిటని పవర్ జాక్ నేతలు నిలదీస్తున్నారు. కేవలం మూడు కంపెనీలు మాత్రమే టెండర్లు వేయడం, నిరసనలు పెరుగుతుండటంతో టెండర్ల గడువును ప్రభుత్వం ఈ నెల 24 వరకు పొడిగించింది.

సమ్మె నిషేధం వెనుక ఆంతర్యమేమిటి?

సాధారణంగా ఏటా జారీ చేసే ఉత్తర్వులే అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో వీటి ప్రాధాన్యత పెరిగింది. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వేలాది మంది కార్మికులు ధర్నాలు నిర్వహిస్తుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. 24వ తేదీతో టెండర్ల గడువు ముగియనున్న నేపథ్యంలో, ఆ తర్వాత కార్మికులు ఎలాంటి నిరసనలు చేపట్టకుండా ఉండేందుకే ఈ సమ్మె నిషేధాస్త్రం ప్రయోగించారని ఆరోపణలు వస్తున్నాయి.

కొందరు సీనియర్ అధికారుల ఒంటెద్దు పోకడల వల్లే..

ఇంధన శాఖలోని కొందరు సీనియర్ అధికారుల ఒంటెద్దు పోకడల వల్లే సమస్య పరిష్కారం కావడం లేదని జాక్ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి పట్టు వీడాలని, లేని పక్షంలో తమ నిరసనలను మరింత ఉధృతం చేస్తామని పవర్ జాక్ నేతలు హెచ్చరించారు. ప్రజాధనాన్ని ఆదా చేసే అవకాశం ఉన్నా, సంస్థకు నష్టం కలిగించేలా ప్రైవేటు భాగస్వామ్యంపై ఎందుకు పట్టుబడుతున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ తీరుపై కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ తరుణంలో సమ్మె లపై నిషేధం విధించడం కేవలం కార్మికుల పోరాటాన్ని అణిచివేసేందుకె నని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రయివేటీకరణ కోసం సమ్మె నిషేధం ఉత్తర్వులు ఇచ్చినంత మాత్రాన సంస్థకు నష్టం జరిపే చర్యలు చేపడితే ఉరుకునేదిలేదని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు . ఏది ఏమైనా జెన్కోలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్న సమయంలో సమ్మెనిషేధం కొత్త సమస్యకు దారి తీస్తుందని చెప్పొచ్చు.



20 నుంచి పార్లమెంట్ సమావేశాలు

న్యూదిల్లీ,జూలై16, సిరి న్యూస్:

ఈ నెల 20 నుంచి ఆగస్టు 17 వరకు అత్యంత ప్రాధాన్యంతో జరగనున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం ఎంపీల కోసం సరికొత్త మార్గదర్శకాల ను జారీ చేస్తూ అధికారిక బులిటెన్ విడుదల చేసింది. ముఖ్యంగా సభలో ప్రజాప్రతినిధుల వ్యక్తిగత గోప్యతను కాపాడటంతో పాటు పార్లమెంటు అంతర్గత భద్రతను మరింత బలోపేతం చేయడంపై ఈసారి ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా.. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలపై సచివాలయం పూర్తిస్థాయి ఆంక్షలు విధించింది. సభా రికార్డులకు భిన్నంగా రహస్యంగా చిత్రాలు తీయడం, వీడియోలు రికార్డ్ చేయడం వంటి అనధికారిక చర్యలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. డిజిటల్ భద్రతా ప్రమాణాల దృష్ట్యా సభలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.నూతన ఆదేశాల ప్రకారం.. సభలోకి స్మార్ట్ వాచీలు, స్మార్ట్ కళ్లద్దాలు, పెన్ కెమెరాల వంటి ఎలాంటి నిఘా ఆధారిత గ్యాడ్జెట్లనూ అనుమతించరు. కేవలం సాంకేతిక ఆంక్షలకే పరిమితం కాకుండా పార్లమెంట్ ప్రాంగణంలో ప్రజాస్వామ్య యుతమైన గౌరవాన్ని కాపాడేందుకు మరికొన్ని కఠిన నిబంధనలనూ ఈ బులిటెన్‌లో చేర్చారు. పార్లమెంట్ ఆవరణలో ధర్నాలు, రాజకీయ నిరసనలు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించారు. అలాగే సభా సమయాన్ని, వాతావరణాన్ని దెబ్బతీసేలా ప్లకార్డులు ప్రదర్శించడం, ఆయుధాలు తీసుకురావడం వంటి చర్యలను పూర్తిగా నిరాకరించారు. వీటితో పాటు పార్లమెంటు పరిధిలో ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు లేదా పూజలు నిర్వహించకూడదని స్పష్టం చేస్తూ, సభా మర్యాదలను, శాంతిభద్రతలను కాపాడేందుకు ఎంపీలందరూ సహకరించాలని లోక్‌సభ సచివాలయం ఈ విస్తృతమైన మార్గదర్శకాల ద్వారా కోరింది.

గోదావరి జలాలపై ప్రత్యేక ప్రణాళిక

ఖమ్మం/హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్ :

గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీటిని గ్రావిటీ, లిఫ్ట్ ద్వారా గరిష్ఠంగా వినియోగంలోకి తీసుకు రావాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ముందుకు వెళుతున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్, సీతమ్మ సాగర్ మల్టీపర్పస్ ప్రాజెక్టును మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. అంతర్జాతీయంగా వస్తున్న వాతావరణ మార్పులు, విపత్కర పరిస్థితులను తట్టుకునేలా ముందే ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా పడివడిగా అడుగులు వేస్తోందన్నారు. మూడు రోజుల క్రితం దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సమ్మక్క బారేజ్ బ్యాక్ వాటర్ నుంచి నీటిని పూర్తిస్థాయిలో లిఫ్ట్ చేసేందుకు అన్ని పంపులను ఆన్ చేయడమే కాక దాదాపు 12 జిల్లాలు, 17 నియోజకవర్గాలకు సంబంధించి 22 రిజర్వాయర్లను నింపే కార్యక్రమానికి స్వయంగా అక్కడే ఉండి సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఇవాళ సీతారామ ప్రాజెక్టు వద్దకు వచ్చి సమీక్షించి ఎక్కడికక్కడే ఆదేశాలు ఇస్తూ పనులు వేగవంతం చేసే ప్రక్రియ చేపట్టామన్నారు.

తెలంగాణ ప్రాంతంలో గోదావరి నదిపై ఉన్న ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆనాడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోదావరి జలాలను జిల్లా రైతులకు అందించాలనే ఉద్దేశంతో లోతుగా అధ్యయనం చేసి రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారంటూ అప్పుడు ఇదే స్థానం నుంచి పనులు ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆనాడు రాజీవ్ సాగర్ దుమ్ముగూడెం ప్రాజెక్టును రూ.1,681 కోట్లతో రెండు లక్షల ఎకరాలకు నీరందించేలా ప్లాన్ చేశారన్నారు. గోదావరి - శబరి నదులు కలిసే ప్రాంతం రుద్రంకోట వద్ద ఇందిరా సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రూ.1,824 కోట్లతో మరో రెండు లక్షల ఎకరాలకు నీరందించేలా పనులు ప్రారంభించారని చెప్పారు. రాష్ట్ర విభజనకు ముందే ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి దాదాపు రూ.2,000 కోట్లు ఖర్చు చేసినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కేవలం రూ.1,505 కోట్లు ఖర్చు చేస్తే నాలుగు లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చే ఈ ప్రాజెక్టులను కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనతో రీడిజైనింగ్ చేసిందన్నారు. ఈ కారణంగా సీతమ్మ సాగర్ బ్యారేజ్‌తో కలుపుకుని దాదాపు రూ.24,000 కోట్లకు ప్రాజెక్టు వ్యయాన్ని పెంచారని, అందులో దాదాపు రూ.7,500 నుంచి రూ.8,000 కోట్లు అదనంగా ఖర్చు పెట్టే పరిస్థితి వచ్చిందని వివరించారు. పీసీసీ అధ్యక్షుడుగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్‌గా తాను సభలోనూ, బయటా వివరాలతో ఈ దోపిడీని ఎండగట్టామన్నారు. ఆనాడు రెండు ప్రాజెక్టులను పూర్తి చేయమని చెప్పినా వినకుండా కేసీఆర్ ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేబినెట్ మొత్తం కలిసి ఈ ప్రాజెక్టులపై సుదీర్ఘంగా సమీక్ష చేసి ఇప్పటికే చాలా డబ్బు ఖర్చు పెట్టారు కాబట్టి ప్రాజెక్టును ఆపడం సరికాదని, దీనిని కొనసాగించి పూర్తిచేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ లేకపోవడం, రిజర్వాయర్ల కెపాసిటీ సమస్యలను సరిదిద్దుతూ, సాగర్ కెనాల్‌తో లింక్ చేస్తూ రాజీవ్ కెనాల్‌ను కలపడం, వైరా రిజర్వాయర్, పాలేరు రిజర్వాయర్‌లను లింక్ కెనాల్స్, టన్నెల్స్ ద్వారా నింపే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. సత్తుపల్లి వరకు నీళ్లు తీసుకెళ్లేలా పనులను వేగవంతం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పనులను పూర్తి చేసేందుకు నెలవారీ క్యాలెండర్‌ను ఏర్పాటు చేసుకొని సమీక్షలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ఇది ప్రజల ప్రభుత్వం.. ఏ ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా, జరిగిన పనులను ముందుకు తీసుకు వెళుతూ ప్రాధాన్యతగా తీసుకుని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం స్పష్టంగా ప్రకటించారు. గోదావరి నదిలో చివరన ఉన్న ఈ ప్రాజెక్టు నుండి గరిష్ఠంగా నీటిని తీసుకుని జిల్లా రైతాంగ ఆశలను నెరవేరుస్తామని విస్పష్టంగా ప్రకటించారు.

ఓట్లు- సీట్లు ఇవ్వలేదని

బీఆర్ఎస్ కక్ష: మంత్రి పొంగులేటి

బీఆర్ఎస్ పార్టీని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఎప్పుడూ సరిగా ఆదరించడంలేదనే కక్షతో అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టుతోపాటు పలు నీటి ప్రాజెక్టులను ఆ పార్టీ నాయకులు గాలికి వదిలేశారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టును ఆయన గురువారం సందర్శించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పరిస్థితిని చూస్తే కడుపు తరుక్కుపోతోందన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీకి ఈ ప్రాంతీయులు ఓట్లు వేసి సీట్లు ఇవ్వనందున గిరిజనులు అధికంగా ఉండే కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు ఉపయుక్తమైన సీతారామ ప్రాజెక్టుకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రాజెక్టులకు మహర్దశ పట్టినట్లే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మళ్లీ వాటిని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఎలాంటి భేషజాలకు, పట్టుదలకు పోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసినా సీతారామ ప్రాజెక్టుతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టును కూడా సరిదిద్దే తపనతో పనిచేస్తున్నామని, వారు కట్టారని కాళేశ్వరం ప్రాజెక్టును వదిలేయలేమని అన్నారు. గిరిజనులకు ఉపయోగపడే సీతారామ ప్రాజెక్టుల ప్రాధాన్యత గుర్తించి ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని పూర్తిగా అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. ఉన్న నిధులను బీఆర్ఎస్ పెద్దలు కొల్లగొడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తూ మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల రంగం కుంటుపడకుండా చర్యలు చేపడుతున్నామని, సీతారామ ప్రధాన కాల్వకు గతంలో రూ.115 కోట్లT మాత్రమే ఖర్చు చేసి వదిలేశారని చెప్పారు. ఇప్పుడు నిధులిస్తూ 1480 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి ఖమ్మం, వైరా, సత్తుపల్లి తదితర ప్రాంతాలకు తాగునీటిని కూడా అందిస్తున్నామన్నారు. 1.25 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేస్తూ కరవు వచ్చినా కాపాడేలా చేస్తున్నామని, అవసరమైతే అదనంగా నీటిని విడుదల చేస్తామని తెలిపారు. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన బీఆర్ఎస్ పెద్దలు కడుపులో విషం పెట్టుకుని అబద్ధాలతో కాలంగడుపుతున్నారని విమర్శించారు. పదేళ్ల పాలనలో ప్రజల కష్టం గుర్తించని నాటి పెద్దలు ఇప్పుడు ఈ ప్రభుత్వం ఎలా పని చేస్తున్నదో చూస్తూ జ్ఞానం తెచ్చుకోవాలి అని మంత్రి పొంగులేటి హితవు పలికారు.

ప్రాణహితకు మళ్లీ ప్రాణం

భద్రాద్రి కొత్తగూడెం/సత్తుపల్లి, జూలై 16:

రాష్ట్ర రైతాంగ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సాగునీటి రంగంలో చరిత్రాత్మక నిర్ణయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సీతారామ ఎత్తిపోతల, సీతమ్మసాగర్, దేవాదుల ఎత్తిపోతల పథకాలను ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి రైతుల కలలను సాకారం చేస్తామని ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సత్తుపల్లి టన్నెల్ వద్ద సీతారామ ప్రాజెక్టు పనులను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి గురువారం పరిశీలించిన అనంతరం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి ఈ ప్రకటన చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహితచేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించేందుకు తమ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు.

సీతమ్మసాగర్‌కు చట్టబద్ధ

మార్గంలో గ్రీన్ సిగ్నల్

సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు గత ప్రభుత్వం అవసరమైన పర్యావరణ అనుమతులు లేకుండానే పనులు ప్రారంభించడంతో న్యాయపరమైన సమస్యలు తలెత్తాయని మంత్రి గుర్తు చేశారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ప్రభుత్వం సమర్థంగా పోరాడుతోందని, అవసరమైన అన్ని కేంద్ర అనుమతులు సాధించి చట్టబద్ధంగా పనులు పూర్తి చేస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టుకు అవసరమైన 67 టీఎంసీల గోదావరి జలాల వినియోగానికి కేంద్ర జల సంఘం తుది అనుమతి ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్ప విజయమని మంత్రి పేర్కొన్నారు. దీంతో ప్రాజెక్టు పూర్తి మరింత వేగవంతం కానుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి సాగు భూమికి గోదావరి జలాలు అందించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. భూసేకరణ, పర్యావరణ అనుమతులు, సాంకేతిక అంశాలన్నింటినీ వేగంగా పరిష్కరించి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

కాళేశ్వరం పునరుద్ధరణ శాస్త్రీయంగానే

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ సూచనల మేరకు అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో కొనసాగుతోందని మంత్రి తెలిపారు. అన్ని పరీక్షలు పూర్తయి భద్రతా ధ్రువీకరణ లభించిన తర్వాతే బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. కాళేశ్వరం బ్యారేజీల్లో నీరు నిల్వ చేయకుండానే తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో పంట పండించారని మంత్రి తెలిపారు. యాసంగి సీజన్‌లో సుమారు 82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి దాదాపు రూ.19 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ రెండున్న రేళ్లలో ధాన్యం కొనుగోలు ద్వారా రైతులకు దాదాపు రూ.80 వేల కోట్లకు పైగా నేరుగా చెల్లించినట్లు వెల్లడించారు.

నీటిపారుదల శాఖకు కొత్త దిశ

నీటిపారుదల శాఖలో వెయ్యికి పైగా ఇంజినీర్ల నియామకం, దాదాపు 1,800 మంది ఫీల్డ్ సిబ్బంది నియామకం, పెండింగ్ పదోన్నతుల మంజూరు వంటి చర్యలతో శాఖకు కొత్త ఊపు తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. రైతుల శాశ్వత ప్రయోజనాల కోసం, ప్రజల భద్రత కోసం, శాస్త్రీయ ప్రమాణాల ఆధారంగానే ప్రతి సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు.

కల్మా చదవాల్సిన అవసరం లేదు

హైదరాబాద్, జూలై 16 , సిరి న్యూస్:

సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్‌లో రెండో తరగతి హిందూ విద్యార్థినికి కల్మా, సూరా అల్‌ఫాతిహా నేర్చుకుని రావాలని హోమ్‌వర్క్ ఇవ్వడం అత్యంత అభ్యంతరకర విషయమని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. విద్యా సంస్థలు విద్యను బోధించాలే తప్ప ఏ విద్యార్థిపైనా మతపరమైన అంశాలను బలవంతంగా రుద్దే హక్కు లేదన్నారు. మొన్నటికి మొన్న ఆర్మూరులో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియకుండా హిందూ పిల్లలకు ఉర్దూ నేర్పిస్తే ఇదేంటని ప్రశ్నించిన ప్రజలపై అక్రమ కేసులు పెట్టారు.. నిన్న అత్తాపూర్‌లో ఆటో వెనక దేవుడి కొటేషన్ రాసుకున్న హిందువును ఒవైసీ మజ్లిస్ పార్టీ నాయకులు బెదిరించి భయభ్రాంతులకు గురిచేశారు.. నేడు సైదాబాద్‌లో హిందూ విద్యార్థులకు కల్మా నేర్పిస్తున్నారు.. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీ ప్రభుత్వం కలిసి హైదరాబాద్‌ను, తెలంగాణను ఏం చేయాలని చూస్తున్నారు అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని, తప్పు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అన్ని ప్రైవేటు స్కూళ్లలో బోధనపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా పెంచాలన్నారు. ఇలాంటి వ్యవహారాలను చూస్తూ ఉరుకునే ప్రసక్తే లేదని, దీనికి తగినమూల్యం చెల్లించుకోక తప్పదని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

హోంవర్క్‌పై వివాదం.. టీచర్‌ను తొలగించిన పాఠశాల

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్

హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న హిందూ విద్యార్థికి ఇస్లామిక్ మత బోధనకు సంబంధించిన పాఠాన్ని హోంవర్క్‌గా ఇవ్వడం వివాదానికి దారితీసింది. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాఠశాల యాజమాన్యం స్పందించి, సంబంధిత ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుంచి తొలగించింది. సైదాబాద్‌లోని 'సక్సెస్' ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న రెండో తరగతి విద్యార్థికి 'దీనియాత్' సబ్జెక్టు కింద 'సూరా ఫాతిహా' చదవాలని స్కూల్ డైరీలో హోంవర్క్ రాసినట్లు తెలిసింది. అంతకుముందు జూలై 11న 'కల్మా' చదవాలని రాసి, ఆ విద్యార్థి ముస్లింయేతరుడని గుర్తించిన తర్వాత దానిని కొట్టివేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని గమనించిన విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని కలిసి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యాసంస్థలో ఇతర మతాలకు చెందిన విద్యార్థులకు ఇలాంటి మతపరమైన పాఠాలు ఇవ్వడం సమంజసం కాదని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన పాఠశాల యాజమాన్యం, ఇది ఉపాధ్యాయురాలి పొరపాటు వల్ల జరిగిన ఘటన అని వివరణ ఇచ్చింది. సంబంధిత ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించడంతో పాటు, భవిష్యత్తులో తమ విద్యా సంస్థల గ్రూపులో ఉద్యోగానికి అనర్హురాలిగా ప్రకటించినట్లు తెలిపింది. తమ పాఠశాలలో ఎక్కువ మంది ముస్లిం విద్యార్థులు ఉన్నందున వారికి మాత్రమే 'దీనియాత్' సబ్జెక్టు బోధిస్తామని, ఇతర మతాలకు చెందిన విద్యార్థులకు ఆ బోధన ఉండదని స్పష్టం చేసింది. ఈ ఘటనపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందిస్తూ,



హిందూ విద్యార్థికి 'కల్మా' లేదా ఇతర మత బోధనకు సంబంధించిన పాఠాలు ఇవ్వడం సరికాదని వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

హిందూ విద్యార్థులకు బొట్టు తప్పనిసరి చేస్తాం: బండి సంజయ్

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే హిందూ విద్యార్థులందరికీ బొట్టు తప్పనిసరి చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. సైదాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో హిందూ విద్యార్థికి కల్మా, సూరా ఫాతిహా చదవాలని హోంవర్క్ ఇచ్చారన్న వివాదం నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ ఘటనపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ విద్యార్థులకు కల్మా, సూరా ఫాతిహా చదవాలని సూచించడం దురదృష్టకరమని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను సమాజంలోని అన్ని వర్గాలు ఖండించాలని, సెక్యులర్ సంస్థలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

సైదాబాద్‌లోని సక్సెస్ ప్రైవేట్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న హిందూ విద్యార్థికి స్కూల్ డైరీలో కల్మా, సూరా ఫాతిహా చదవాలని హోంవర్క్ రాసినట్లు తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ ఘటనపై వారు అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాఠశాల యాజమాన్యం స్పందించి, సంబంధిత ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుంచి తొలగించినట్లు ప్రకటించింది. ఇది పొరపాటున జరిగిన ఘటనేనని, తమ పాఠశాలలో ఇలాంటి సంఘటన ఇదే తొలిసారి అని వివరణ ఇచ్చింది. ఈ వ్యవహారంపై బీజేపీ నాయకులు పాఠశాలను ముట్టడిస్తామని ప్రకటించడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, స్కూల్‌కు వెళ్లే మార్గాల్లో నిఘా ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై గోషా



మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా స్పందించారు. హిందూ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న పాఠశాలలు, సంబంధిత ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సైబర్ నేరాలే అతిపెద్ద సవాలు

• డీపీసీ సి.వి.ఆనంద్

హైదరాబాద్, జూలై 16, సిరి న్యూస్:

సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు వేగవంతమైన సేవలు, సాంకేతిక సామర్థ్యాల పెంపు లక్ష్యంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపడుతున్న కార్యక్రమాలపై డీజీపీ సి.వి. ఆనంద్ గురువారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ బ్యూరోలోని సైబర్ ల్యాబ్, సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ఓసీ), సెంట్రల్ మానిటరింగ్ యూనిట్, సోషల్ మీడియా యూనిట్, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, డిజిటల్ ఫోరెన్సిక్ యూనిట్ తదితర విభాగాలను సందర్శించి వాటి పనితీరు, సాంకేతిక సామర్థ్యాలు, దర్యాప్తు విధానాలు, ఆధునిక సాంకేతికత వినియోగాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తో పాటు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైబర్ నేరాల తాజా ధోరణులు, దర్యాప్తు విధానాలు, కృత్రిమ మేధ వినియోగం, బాధితులకు అందిస్తున్న సేవలు, భవిష్యత్ కార్యాచరణపై డీజీపీకి వివరించారు. స్వయంగా ఏఐ ఆధారిత సైబర్ కాల్ సెంటర్ పనితీరును డీజీపీ పరిశీలించారు. 'నేను సైబర్ మోసంలో డబ్బులు కోల్పోయాను' అని బాధితురాలు చెప్పగానే ఏఐ వ్యవస్థ వెంటనే స్పందించి ఆమెకు ధైర్యం చెబుతూ పేరు, ప్రాంతం, సమీప పోలీస్ స్టేషన్, సంఘటన వివరాలను సేకరించింది. అదే సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఆటోమేటిక్‌గా సమాచారం చేరే విధానాన్ని డీజీపీ పరిశీలించి అభినందించారు. ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు ఏఐ ఆధారిత సేవలను విస్తరించాలని అధికారులకు సూచించారు. అధికారులు వెల్లడించిన గణాంకాల ప్రకారం 2025లో రాష్ట్రంలో సైబర్ నేరాల వల్ల రూ.1,524 కోట్ల ఆర్థిక నష్టం నమోదైనప్పటికీ 2024తో పోలిస్తే 20 శాతం తగ్గుదల నమోదైంది. అదేవిధంగా సైబర్ ఫిర్యాదులు 91,369కు పరిమితమవడంతో ఫిర్యాదుల్లో కూడా 3 శాతం తగ్గుదల నమోదైంది. నేరస్తుల ఖాతాల్లోని నిధులను నిలిపివేసే పీఓహెచ్ మొత్తం రూ.255 కోట్ల నుంచి రూ.279 కోట్లకు పెరగగా, పీఓహెచ్ 9 శాతం నుంచి 12 శాతానికి పెరగడం బాధితుల సొమ్ము రక్షణలో తెలంగాణ సాధించిన పురోగతికి నిదర్శనమని అధికారులు వివరించారు. 2025లో దేశవ్యాప్తంగా నమోదైన 49,620 సైబర్ ఎఫ్ఐఆర్‌లలో రాష్ట్రంలో 21,639 ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. అంటే దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం సైబర్ ఎఫ్ఐఆర్‌లలో 44 శాతం తెలంగాణ నుంచే నమోదయ్యాయి. దీంతో సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. అలాగే రూ.75 లక్షలకు పైగా నష్టం కలిగిన కేసుల్లో 78 శాతం, రూ.1 లక్షకు పైగా నష్టం ఉన్న కేసుల్లో 56 శాతం ఎఫ్ఐఆర్ కన్వర్షన్ రేటు నమోదు కావడం రాష్ట్ర పోలీసుల సమర్థవంతమైన చర్యలకు నిదర్శనమని అధికారులు వివరించారు.

2025లో రాష్ట్రంలో నమోదైన 86,177 ప్రధాన నేరాల ఎఫ్ఐఆర్ లలో 21,639 సైబర్ నేరాలకు సంబంధించినవే. అంటే ప్రతి నాలుగు ప్రధాన నేరాల ఎఫ్ఐఆర్ లలో ఒకటి సైబర్ నేరానిదే. ఇతర ప్రధాన నేరాల వల్ల రూ.207 కోట్ల ఆర్థిక నష్టం జరగగా, సైబర్ నేరాల వల్ల రూ.1,524 కోట్ల నష్టం సంభవించింది. అంటే ఇతర ప్రధాన నేరాల కంటే దాదాపు ఏడు రెట్లు అధిక ఆర్థిక నష్టం సైబర్ నేరాల వల్లే జరుగుతోందని అధికారులు తెలిపారు. సమీక్ష సమావేశం లో డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, తాను డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదట సందర్శించిన ప్రత్యేక విభాగాల్లో ఈగిల్ ఒకటని, ఇప్పుడు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరును పరిశీలించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర భద్రతలో ఈ రెండు విభాగాలు అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు.సైబర్ నేరాలు వేగంగా రూపాంతరం చెందుతున్నందున కొత్త ఆలోచనలు, కృత్రిమ మేధస్సు, ఆధునిక సాంకేతికత, డేటా అనలిటిక్స్ వినియోగిస్తూ ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న జాతీయ పనితీరు సూచికల్లో తెలంగాణ మరింత మెరుగైన స్థానం సాధించే అవకాశం ఉందని, అందుకు సాంకేతిక వ్యవస్థలను నిరంతరం అప్‌డేట్ చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం గ్రేహౌండ్స్, ఆక్టోపస్ వంటి ప్రత్యేక బలగాల పునర్వ్యవస్థీకరణతో పాటు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో, డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన ప్రత్యేక విభాగాల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. అవసరమైతే మానవ వనరులను సమర్థంగా వినియోగించి సైబర్ సెక్యూరిటీ బ్యూరోను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. ఇటీవలి కాలంలో ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్లు, ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్‌లు, డిజిటల్ ఫైనాన్షియల్ మోసాలు వేగంగా పెరుగుతున్నాయని పేర్కొన్న డీజీపీ ఇప్పుడే వీటిని సమర్థంగా నియంత్రించకపోతే భవిష్యత్‌లో మరింత తీవ్రమైన సమస్యలు, పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. 'సైబర్ నేరాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయి.. జీవితాంతం కూడబెట్టుకున్న పొదుపులను ఒక్క క్షణంలో కోల్పోతున్నారు.. భవిష్యత్‌లో నేరాల స్వరూపం ప్రధానంగా సైబర్ నేరాల చుట్టూనే తిరుగుతుంది.. అందువల్ల ప్రతి పోలీసు అధికారి సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి పట్టు సాధించి సైబర్ నేరాలను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి' అని డీజీపీ సూచించారు. తెలంగాణను సాంకేతికత ఆధారిత సైబర్ పోలీసింగ్‌లో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని, వేగవంతమైన స్పందన, ప్రజల్లో విస్తృత అవగాహన, సమర్థవంతమైన దర్యాప్తు ద్వారా సైబర్ నేరాల నియంత్రణలో అగ్రస్థానాన్ని నిలబెట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

విద్యుత్ వెలుగుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

మొదటిపేజీ తరువాయి

కల్పనపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో యుద్ధప్రాతిపదికన అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. కేవలం గత ఆరు నెలల్లోనే 9,800 అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్తగా విద్యుత్ సౌకర్యం కల్పించడం విశేషం. రాష్ట్రంలో మొత్తం 35,781 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 32,109 కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. అంటే దాదాపు 90 శాతం అంగన్‌వాడీ కేంద్రాలు విద్యుత్ వెలుగులతో కళకళలాడుతున్నాయి. మిగిలిన కేంద్రాలకు సైతం త్వరితగతిన వి

వీరభద్రస్వామి ఆలయ పాలకమండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల


ఈనెల 16 నుంచి 20 రోజుల పాటు దరఖాస్తుల స్వీకరణ



గుమ్మడిదల, జూలై 16 (సిరి న్యూస్):

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవస్థానానికి పాలకమండలి (ట్రస్ట్ బోర్డు) ఏర్పాటుకు ఎట్టకేలకు దేవాదాయ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి నోటిఫికేషన్ జారీ చేయగా, ఆలయ పాలకమండలి చైర్మన్‌తో పాటు ధర్మకర్తల (ట్రస్టీల) నియామకానికి అర్హులైన, ఆసక్తి గల భక్తుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుంచి 20 రోజుల పాటు దరఖాస్తులను స్వీకరించ నున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించి, తమ పేర్లను నమోదు చేసుకోవాలని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రామ బ్రహ్మాచారి తెలిపారు.

చెట్లు నరికిన వ్యక్తికి పది వేల జరిమానా



తూప్రాన్ జులై 16 సిరి న్యూస్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లి లో అనుమతి లేకుండా చెట్లను నరికివేసిన వ్యక్తిపై మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది రూ.పది వేల జరిమానా విధించారుపర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపు ప్రతి ఒక్కరి బాధ్యత అని కమిషనర్ తెలిపారు చెట్లు మన జీవనాధారం భవిష్యత్ తరాలకు అమూల్యమైన సంపద అని మున్సిపల్ పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా చెట్లను నరికితే చట్టపరమైన చర్యలతో పాటు జరిమానాలు కూడా విధించబడతాయని హెచ్చరించారు

నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడం నా కర్తవ్యం

నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి అపర్ణ



నర్సాపూర్ జూలై 16 (సిరి న్యూస్)

తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకుతె లంగాణ రక్షణ సేన పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ గా అపర్ణను నియమించారు అందుకు గాను గురువారం నర్సాపూర్ పట్టణంలో చౌరస్తా నుండి అజయ్ బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించారు అపర్ణ మాట్లాడుతూ కవితక్క నాపై నమ్మకంతో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని బలంగా చేయుటకు తన వంతు కృషి ఉంటుందని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని గెలిపించడం తమ కర్తవ్యం అని పార్టీని బలోపేతం చేయడం ప్రతి గ్రామాలలో పాంచ జన్య సూత్రాలను జనాల్లోకి తీసుకెళ్లి పార్టీని బలంగా తయారు చేయుటకు తన వంతు కృషి ఉంటుందని అన్నారు

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి





- **ప్రత్యేక వాహనాల తనిఖీల్లో కేసులు నమోదు**
- **డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురు పట్టివేత**
- **ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్**

గుమ్మడిదల, జూలై 16 (సిరి న్యూస్):

నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా గుమ్మడిదల పోలీసులు గురువారం రాత్రి ప్రత్యేక వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుమ్మడిదల పోలీస్ స్టేషన్ ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మండలంలోని ప్రధాన కూడళ్లు, రహదారులపై వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 232 వాహనాలను పరిశీలించగా, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 89 రియలైజేషన్ కేసులు, 4 స్పాట్ చలానా కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురిపై కేసులు నమోదు చేశారు. వీరిలో జూలై 15న ఒకరు, జూలై 16న ముగ్గురు పట్టుబడినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే 90 వాహనాల పత్రాలను కూడా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అరుణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడంతో పాటు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలు చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహక రించాలని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగు తాయని ఎస్ఐ తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం.

- **ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి.**
- **గ్రామ సర్పంచ్ వెంకుగారి ఉమా సంజీవరెడ్డి.**
- **ఆర్ వెంకటాపూర్ గ్రామంలో చెక్కుల పంపిణీ.**

రామాయంపేట, జూలై 16 (సిరి న్యూస్)



రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకున్నప్పుడే ఆ పథకాలకు సార్థకత లభిస్తుందని ఆర్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ వెంకుగారి ఉమా సంజీవరెడ్డి తెలిపారు.గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన నడిపొల్ల అరుణ్ కుమార్ కు గురువారం నాడు రామాయంపేట మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్ ను ఆ గ్రామ సర్పంచ్ యెంకుగారి ఉమా సంజీవరెడ్డి అందజేశారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని కొనియాడారు. తాను సర్పంచ్ కాక ముందు గ్రామంలో ఉన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. తాను ఎన్నికల సమయంలో గ్రామానికి ఇచ్చిన హామీలన్నింటినీ ప్రజల సహకారంతో నెరవేరుస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఎందుకు గ్రామంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల సహకారం ఉంటేనే సాధ్యపడుతుందని ఉమా సంజీవరెడ్డి తెలిపారు. సిఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనురాధ నరేశ్,వార్డు సభ్యులు నాగరాణి రాజాగౌడ్,పుర్ర స్వామి,కా రోబార్ రత్నం,రేఖయ్య ఇతరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పరికరాల పంపిణీలో అవకతవకలు

కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు

సిద్దిపేట జులై 16(సిరి న్యూస్)



తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులకు అందించాల్సిన పరికరాల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని తెలంగాణ దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన దివ్యాంగులను పక్కనపెట్టి, అనర్హులకు స్కూటీలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు, బిజినెస్ వాహనాలు, ఆటోలు పంపిణీ చేశారని ఆరోపించారు.ఈ విషయంపై వెంటనే అధికారులు, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్, సంబంధిత శాఖ మంత్రి స్పందించి చర్యలు తీసుకోవాలని లేదంటే నిజమైన అర్హులతో కలిసి సచివాలయాన్ని ముట్టడించి, సీఎం రేవంత్ రెడ్డితో ముఖాముఖి చర్చకు దిగుతామని హెచ్చరించారు.రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పరికరాల పంపిణీ వివరాలను అధికారులు సమీక్షించి, ఎవరికి ఏ వాహనాలు ఇచ్చారో రికార్డులను సరిచే యాలని రెండుసార్లు లబ్ధి పొందిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఇలాంటి అన్యాయాలు ఇకనైనా ఆపి, నిజమైన అర్హులకు పరికరాలు అందజేయాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను అశోక్ డిమాండ్ చేశారు. అవసరమైతే దివ్యాంగుల హక్కుల కోసం ఎంతదూరమైనా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గొడుగు స్వరూప ఉపాధ్యక్షులు చామకూర సంజు గౌరవ సోదరులు తెల్ల పద్మా రెడ్డి ప్రచార కార్యదర్శి మెట్ల నర్సయ్య వెంకట్ రాజు పరశురాములు కీర్తి సురేష్ పాల్గొన్నారు

ఘనంగా సమ్మక్క-సారలక్క బోనాల పండుగ.

- **బోనం ఎత్తుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా.**
- **ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి.**

రామాయంపేట, జూలై 16(సిరి న్యూస్)



రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ని 1వ వార్డు లో దాసరి బస్తీ కాలనీ వాసుల ఆరాధ్య దైవం అయిన సమ్మక్క, సారలక్క దేవతల బోనాల పండుగ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా బోనం ఎత్తు కోవడం జరిగింది. అమ్మవారి దయతో రాష్ట్రం లో వర్షాలు కూరవాలని, అలాగే రామాయంపేట పట్టణ, మరియు మండల ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్స్ గుగులోత్ రవి, భైరం స్వప్న కుమార్, దేవుని రంజిత్, దాకి శ్యామల స్వామి, కోఆప్షన్ సభ్యులు చింతల రాధాభవాని, డి సి సి ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, డి సి సి కార్యదర్శి పోచమ్మల గణేష్, మాజీ పట్టణ అధ్యక్షులు దాకి స్వామి, మాజీ కౌన్సిలర్ బొర్ర అనిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతల స్వామి, తొంటపల్లి యాదగిరి, గావు భాస్కర్, అసది రాజు, గావు సురేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు విరాట్, భాను, సుదీర్, గణేష్, నరేష్, సాయి, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు ఐక్య ఉద్యమం అవసరం: వీరయ్య.

- **బీహెచ్ఈఎల్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో పరిరక్షణ సదస్సు..**

రామచంద్రపురం, జూలై 16 (సిరి న్యూస్):



ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు అన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగి సంఘాలు, అసోసియేషన్లు ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి. వీరయ్య పిలుపునిచ్చారు.బీహెచ్ఈఎల్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో, ఓబీసీ, ఎస్సీ/ఎస్టీ, బీడీఏ ఈడబ్ల్యూ అసోసియేషన్ల సహకారంతో నిర్వహించిన ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించడం నేటి పరిస్థితుల్లో అత్యంత అవసరమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యుత్ సవరణ బిల్లు, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ బిల్లుల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు సాధారణ ప్రజలపై అదనపు భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ క్రమంగా బల హీనపడిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించి వాటిని బలోపేతం చేయడమే దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి భాష, ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజు, కార్యదర్శి నాగమోహన్, బీడీఏఈడబ్ల్యూ అసోసియేషన్ అధ్యక్షుడు యేసుదాస్, కార్యదర్శి కృష్ణవేణితో పాటు వివిధ అసోసి యేషన్ల కార్యవర్గ సభ్యులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ.





రామాయంపేట, జూలై 16 (సిరి న్యూస్)

రామాయంపేట మున్సిపాలిటీలో 7వార్డు కి చెందిన బొగ్గుల మహేష్ కు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా చేతుల మీదుగా గురువారం నాడు సీఎం రిలీఫ్ ఫండ్ (సిఎంఆర్ఎఫ్) చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవుని రంజిత్ , కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ చింతల యాదగిరి, జిల్లా కార్యదర్శి పోచమ్మల గణేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు డాకిస్వామి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల స్వామి, ఎనిశెట్టి అశోక్, గోల్పర్తి యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు చిలుక విరాట్ ,భాను ప్రసాద్, దేవుని నరేష్ ,నరేందర్ సాయి ,తేజ సుధీర్ గౌడ్ ,గణేష్, కార్తీక్ పాల్గొనడం జరిగింది...

బిఎల్ఓ ,బిఎల్ఏ లకు సన్మానం.

రామాయంపేట మున్సిపల్ పరిధిలో 7వ వార్డు లో ని 90వ బూత్ లో సర్, ఇమ్యూన రేషన్ ఫామ్ డిజిటలైజేషన్ కార్యక్రమం (బి ఎల్ ఓ)గంగుల ప్రవంతి మరియు (బి ఎల్ ఎ)తొంటవాలి కార్తీక్ పూర్తి చేయటం జరిగింది. అందుపలన వారిద్దరిని గురువారం నాడు మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా సన్మానం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో మాజీ పట్టణ అధ్యక్షుడు దాకి స్వామి,తొంటావాలి యాదగిరి,ఎర్రం సత్యం,సాదుల పర్శరాములు, రొయ్యల స్వామి,సాదుల రాజు,కుమ్మరి నవీన్,బెస్త దీపక్ తదితరులు పాల్గొండం జరిగింది.

సంగారెడ్డిలో వైభవంగా జగన్నాథ రథయాత్ర

- ప్రారంభించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి
- కొత్త బస్టాండ్ నుండి పీఎస్సార్ గార్డెన్ వరకు సాగిన ఆధ్యాత్మిక యాత్ర
- హరినామ స్మరణతో మార్మోగిన సంగారెడ్డి పురవీధులు
- ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఆధ్యాత్మిక వేడుక

సంగారెడ్డి, జూలై 16 (సిరి న్యూస్):



సంగారెడ్డి పట్టణంలో అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర మహోత్సవం కన్నుల పండువగా సాగింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. కొత్త బస్టాండ్ వద్ద ప్రారంభమైన ఈ రథయాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పీఎస్సార్ గార్డెన్ వరకు కొనసాగింది. జగన్నాథ్ కీ జై అంటూ భక్తులు చేసిన హరినామ స్మరణతో పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. యాత్రలో భాగంగా భక్తుల భజనలు, సంకీర్తనలు మరియు మహిళలు ప్రదర్శించిన కోలాట నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఉత్సాహపరిచిన జగ్గారెడ్డి..

గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరాయంగా రథయాత్రను నిర్వహిస్తూ ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న ఇస్కాన్ ప్రతినిధులను జగ్గారెడ్డి అభినందించారు. అంతేకాకుండా, ఆయన స్వయంగా భక్తి పాటలు పాడుతూ భక్తులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కూన సంతోష్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఇస్కాన్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



గ్రామీణాభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వీడండి

- ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి
- సమన్వయంతో పనిచేసి గడువులోగా పనులు పూర్తి చేయాలి
- అధికారులకు కలెక్టర్ ప్రతీక్ జైన్ హెచ్చరిక

సంగారెడ్డి, జూలై 16 (సిరి న్యూస్) :



జిల్లాలో చేపట్టిన గ్రామీణాభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల అమలులో ఏమాత్రం జాప్యం జరిగినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్‌లో డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజినీర్లు, ఇతర అధికారులతో ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివో భవనాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, అంగన్‌వాడీ భవనాలు మరియు కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల వినియోగాన్ని మెరుగుపరిచేందుకు వెంటనే స్టీమ్‌లైన్ చేయాలని, అవసరమైన పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్, టాయిలెట్ల నిర్మాణానికి అంచనా ప్రతిపాదనలను వేగంగా సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు నిరంతరాయంగా అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణాభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకమని పేర్కొన్న కలెక్టర్, మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనుల వేగాన్ని పెంచాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. డివిజనల్ పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, డీఆర్‌డీఓ జ్యోతి, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలి

- సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలి.
- విధుల్లో క్రమశిక్షణ పాటించాలి
- రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- పోలీస్ స్టేషన్‌ను సంవత్సర సందర్శనలో భాగంగా తనిఖీ
- తూప్రాన్ డి.యస్. నరేందర్ గౌడ్,

నర్సాపూర్ జూలై 16 (సిరి న్యూస్)






నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌ను సంవత్సర సందర్శనలో భాగంగా గురువారం తూప్రాన్ డి.యస్.పి నరేందర్ గౌడ్, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, పలు అంశాలపై అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించారు కేసుల దర్యాప్తు పురోగతి . కేసుల విచారణ వేగవంతంగా పూర్తి చేయాలి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు . రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించి, ముఖ్య కూడళ్లు ప్రమాదకర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని . స్టేషన్ పరిధిలో నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, పోలీస్ అధికారుల యొక్క కిట్లను క్షుణ్ణంగా పరిశీలించి, తగు సూచనలు చేశాడు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో పాటు ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల ఫిర్యాదులను సత్వరమే స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి ఆదేశించారు. నర్సాపూర్ సీఐ రంగ కృష్ణ, ఎస్సై రంజిత్ రెడ్డి, పియస్, కృష్ణ-ఏ యస్. ఐ, శివకుమార్, ముజీబ్ అహ్మద్, సుందర్ రాజు, స్టేషన్ రైటర్-సురేష్ ఇతర పోలీస్ సిబ్బంది, ఉన్నారు.

చలో కొండపోచమ్మ సాగర్ కి పిలుపు

నూనె కుమార్ యాదవ్

గజ్వేల్ జులై 16 (సిరి న్యూస్)



కాళే శ్వరం ప్రాజెక్టు నుంచి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్‌కు నీటిని విడుదల చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "చలో కొండపోచమ్మ సాగర్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం జూలై 17 శుక్రవారం ఉదయం 9 గంటలకు పాములపర్తి సమీపంలోని కొండపోచమ్మ సాగర్ వద్ద జరుగుతుందని ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రైతుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చారు.

శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే జీఎంఆర్..

పటాన్ చెరు, జూలై 16 (సిరి న్యూస్):



పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గురువారం తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సు ప్రభాత సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, రాష్ట్ర ప్రజల సుభిక్షం కోసం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ దర్శనంలో గూడెం సందీప్ రెడ్డి, రామచంద్రారెడ్డి, సోమ శీనయ్య, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఎస్.వి. నూకరాజుకు పీహెచ్.డీ.

పటాన్చెరు, జూలై 16 (సిరి న్యూస్):



హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి శ్రీధరాల వి. నూకరాజుకు పీహెచ్.డీ. లభించింది. దీర్ఘకాలిక వాపు సంబంధిత వ్యాధుల చికిత్స కోసం టెరిఫ్లునోమైడ్ ఆధారిత వినూత్న స్థానిక (టాపికల్) ఔషధ రూపాల అభివృద్ధిపై డాక్టర్ పవన్ కుమార్ మార్గదర్శకత్వంలో నిర్వహించిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ లభించింది.ఈ సందర్భంగా గీతం విశ్వవిద్యాలయం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ తదితరులు డాక్టర్ నూకరాజును అభినందించారు.

ఎస్ ఐఆర్ ప్రక్రియలో ఓటర్లకు అవగాహన కల్పించిన బూరుగడ్డ పుష్పనగేష్..



రామచంద్రపురం, జూలై 16 (సిరి న్యూస్):

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా రామచంద్రపురం డివిజన్‌లోని శ్రీ సాయినగర్, శ్రీనివాస్‌నగర్ కాలనీల్లో బీఎల్‌వోలు చేపడుతున్న ఇంటింటి సర్వేలో మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలు ఓటర్ ఎన్యూమరేషన్ కేంద్రాలను సందర్శించిన ఆయన, బీఎల్‌వోలతో కలిసి ఓటర్లతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియ గడువును మరో 10 రోజులు పొడిగించిన నేపథ్యంలో ప్రతి అర్హ ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్దిష్ట గడువులోపు ఫారాలను సమర్పించాలని కోరారు.ఫారంపై సంబంధిత బీఎల్‌వో ఫోన్ నంబర్ ఉంటుందని, ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా వారిని సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని బూరుగడ్డ పుష్పనగేష్ సూచించారు.

సంగారెడ్డిలో మెగా జాబ్ మేళా

- 120 ఉద్యోగాల భర్తీకి రంగం సిద్ధం
- 18న ఉదయం 10.30 గంటలకు ఇంటర్వ్యూలు
- జిల్లా ఉపాధి అధికారి ప్రకటన

సంగారెడ్డి, జూలై 16:

సంగారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం మరో భారీ జాబ్ మేళాకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 18వ తేదీ (శుక్రవారం) ఉదయం 10.30 గంటలకు సంగారెడ్డిలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం వేదికగా ఈ మేళా జరగనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. రవికిరణ్ రెడ్డి వెల్లడించారు. ఈ మెగా జాబ్ మేళాలో స్వతంత్ర మైక్రో ఫిన్ లిమిటెడ్ మరియు క్వెస్ కార్పొరేషన్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని నేరుగా ముఖాముఖి ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి. ఫీల్డ్ ఆఫీసర్ 20 ఖాళీలు ఉన్నాయి. కనీస విద్యార్హత ఎస్ఎస్సీ లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. వయస్సు 18-35 ఏళ్ల మధ్య ఉండాలి. జీతం రూ. 15వేల నుంచి రూ. 20వేల వరకు చెల్లిస్తారు. బ్రాడ్‌హ్యాండ్ ఉద్యోగాలు 100 ఖాళీలు ఉన్నాయి. విద్యార్హత ఇంటర్మీడియట్. సంబంధిత రంగంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. వయస్సు 18-35 ఏళ్లు. నెలకు రూ. 23వేల వేతనం అందజేస్తారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీలను వెంట తెచ్చుకోవాలి. మరిన్ని వివరాల కోసం కార్యాలయ పనివేళల్లో 08455-271010 నంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు. అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి అధికారి కోరారు.

నేరాల నియంత్రణలో టెక్నాలజీని వినియోగించాలి

- పరిశ్రమల ప్రాంతాల్లో నిఘా పెంచాలి
- సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించాలి
- జిన్నారం పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ తనిఖీలు
- రికార్డుల నిర్వహణ, స్టేషన్ పనితీరుపై సంతృప్తి

జిన్నారం, జూలై 16 (సిరి న్యూస్):

వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం జిన్నారం సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ సిబ్బంది పనితీరును సమీక్షించడంతో పాటు, నేరాల నియంత్రణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు కీలక సూచనలు చేశారు. తనిఖీల్లో భాగంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టేందుకు క్రైమ్ ప్రోన్ ఏరియాలను గుర్తించి, అక్కడ నిఘా పెంచాలని ఎస్‌హెచ్‌ఓను ఆదేశించారు. ముఖ్యంగా పరిశ్రమలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో పలస కార్మికుల కదలికలపై నిఘా ఉంచాలని, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల కదలికలను బీట్ డ్యూటీల ద్వారా నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. కేసులకు సంబంధించిన వాహనాలను సకాలంలో కోర్టులో డిపాజిట్ చేయాలని, అన్‌క్లెయిమ్డ్ వాహనాలను వేలం వేయాలని ఆదేశించారు. యువ కానిస్టేబుళ్లు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని స్టేషన్ రైటర్లుగా ఎదగాలని ఎస్పీ సూచించారు. సీసీటీఎన్ఎస్-2.0, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య, సైబర్ క్రైమ్ పోర్టల్, ఐరాడ్ వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి కేసును, రికార్డును ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లోని పెద్దలు, యువతతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.



జిన్నారం సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్వహణ బాగుందని ప్రశంసించిన ఎస్పీ, సిబ్బందిని మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరువు డీఎస్పీ ప్రభాకర్, జిన్నారం సీఐ పి. రమణారెడ్డి, ఎస్‌హెచ్‌ఓ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మ్

వెల్దుర్తి, జులై 16,(సిరి న్యూస్):



వెల్దుర్తి మండల కేంద్రంలోని ఆరెగూడెం గ్రామ శివారులో రోడ్డుకు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం ఒక వైపుకు తీవ్రంగా వంగిపోవడంతో స్థానిక రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.రోజూ వ్యవసాయ పనుల కోసం ఈ మార్గంలో రాకపోకలు సాగించే రైతులు, ఎప్పుడైనా స్తంభం కూలిపోతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో గాలులు, వర్షాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదం మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు.ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పెద్ద ప్రమాదం జరుగకముందే అధికారులు స్పందించి స్తంభాన్ని సరిచేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ఇలాంటి సమస్యలను సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- మళ్లీ తప్పకుండా అధికారంలోకి..
- ఎమ్మెల్యే చింత ప్రభాకర్
- చెర్లగోపులారంలో అభివృద్ధి పనులు శంకుస్థాపన

కొండాపూర్, జూలై 16 (సిరి న్యూస్):

కొండాపూర్ మండలం చెర్లగోపులారం గ్రామంలో రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ప్రజలు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయడం వల్లనే నేడు తెలంగాణ గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో నడిచిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని ఎమ్మెల్యే విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజల మద్దతుతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మల్ల గౌడ్, శ్రీధర్ రెడ్డి, రామచంద్రయ్య, ప్రేమ నందం, ప్రకాష్, అమరేందర్ రెడ్డి, కృష్ణ మూర్తితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.



రోడ్డుపై కూలిన మహా వృక్షం!

- శానిటరీ ఇన్స్పెక్టర్' మెరుపు' చర్యలు
- సమయస్ఫూర్తి చాటిన వినోద్!
- వాహనదారుల హర్షం

జిన్నారం జులై 16 సిరి న్యూస్

బొల్లారం డివిజన్ పరిధిలో గురువారం ఒక్కసారిగా వీచిన ఈదురు గాలుల దాటికి ఓ భారీ వృక్షం వేళ్ళతో సహా రోడ్డుపై కూలిపోయింది.స్తంభించిన ట్రాఫిక్ ప్రధాన రహదారిపై మహావృక్షం అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.మెరుపు స్పందన విషయం తెలుసుకున్న శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మాన్సూన్ టీం సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. యుద్ధప్రాతిపదికన పనులు శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తూ సిబ్బందితో కలిసి చెట్ల కొమ్మలను వేగంగా నరికి వేయించారు. సమయస్ఫూర్తి ఉపశమనం వినోద్ కుమార్ చూపిన చొరవతో అతి తక్కువ సమయంలోనే రోడ్డు పూర్తిగా క్లియర్ ఐ ట్రాఫిక్ పునరుద్ధరించబడింది. ప్రజల హర్షం వాహనదారుల ఇబ్బందులను గుర్తించి సూపర్ స్పీడ్ తో స్పందించిన శానిటరీ ఇన్స్పెక్టర్ పై స్థానికులు ప్రయాణికులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.



జగన్నాథ రథోత్సవం అంగరంగ వైభవం!

- రథమెక్కిన లోకనాథుడు
- జగమేలే స్వామి రథయాత్ర వైభోగం
- జగన్నాథుడు 'బాలభద్రుడు 'సుభద్రాదేవి'లకు
- చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు

జిన్నారం జులై 16 సిరి న్యూస్

బొల్లారం డివిజన్లోని వైయస్సార్ కాలనీలో పూరి జగన్నాథ్ ఆలయ రథోత్సవాన్ని గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ యాత్రను తిలకించేందుకు నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. జగన్నాథుడు, బాలభద్రుడు, సుభద్ర దేవి'లను అందంగా ముస్తాబు చేసిన రతాలలో ప్రతిష్టించారు. నాయకులు చంద్రారెడ్డి మరియు వరప్రసాద్ రెడ్డి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒడిశా జగన్నాథుడి ఊరేగింపు మాదిరిగానే పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు రతాలను లాగేందుకు పోటీపడ్డారు. అడుగడుగున జగన్నాథుడికి బ్రహ్మరథం పట్టారు. జెటర్ సర్వీస్ రోడ్డును మీదుగా దేవతల గుట్ట వరకు రథోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా ముగించారు. రథయాత్రకు హాజరైన భక్తుల కోసం అన్నదాన వితరణ కార్యక్రమంలో యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. తిరిగి ఈనెల 24'వ తేదీన జగన్నాథుడు సోదరీ సోదరుల సమేతంగా ఆలయానికి చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, నాయకులు చక్రపాణి, శ్రీనివాస్, యువజన నాయకులు దిగంబర్, సురేష్, రామకృష్ణ, ఆకాష్, కమిటీ సభ్యులు, ఆయా ప్రాంతాల భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ఈ నెల 18న మెదక్ కు రానున్న హీరో మంచు విష్ణు.

- జిల్లా కలెక్టర్,జిల్లా టూరిజం శాఖ ఆహ్వానం.

మెదక్ జూలై,16(సిరి న్యూస్)

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,జిల్లా టూరిజం శాఖ అధికారుల ఆహ్వానం మేరకు ఈ నెల 18న టాలీవుడ్ విలక్షణ నటుడు మంచు విష్ణు బాబు మెదక్ రానున్నారని జిల్లా టూరిజం శాఖ అధికారి రమేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడుపాయల వన దుర్గ మాతను,మెదక్ ఖిల్లా ను,చర్చిని హీరో మంచు విష్ణు సందర్శిస్తారని అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.



పర్యాటక ప్రాంతంగా మెదక్ అభివృద్ధి

- జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి చెందేందుకు ప్రణాళికలు సిద్ధం.
- టూరిజం కన్సల్టెంట్ శవంతి గుప్తా, భువన్.

మెదక్ జూలై,16(సిరి న్యూస్)

మెదక్ జిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి ఎందుకు చిందేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశించారు.జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాల అభివృద్ధి చేయడంలో భాగంగా గురువారం జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను ప్రముఖ టూరిజం, పర్యాటక విభాగం కన్సల్టెంట్ శవంతి గుప్తా, భువన్ సందర్శించారు.మెదక్ జిల్లాను టూరిస్ట్ హబ్‌గా అభివృద్ధి చేయడం,జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటిరోజు జిల్లాలోని నర్సాపూర్ అర్బన్ పార్క్, పార్క్ కాటేజీలు, వెంకట్రావుపేట కోట, మెదక్ ఖిల్లా ప్రాంతాలను సందర్శించడం జరిగిందన్నారు.జిల్లాలోగల అనేక చారిత్రక ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా (టూరిస్ట్ హబ్‌లుగా) తీర్చిదిద్దేందుకు టూరిజం కన్సల్టెంట్ అధికారులు శవంతి గుప్తా, భువన్ లు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు ఆయా ప్రాంతాల్లో ఉన్న సహజ వనరులు, చారిత్రక విశిష్టత, పర్యాటకులకు అందుబాటులో ఉన్న మౌలిక వసతులతో పాటు మరింత అభివృద్ధి చేయాల్సిన అంశాలను వారు పరిశీలించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రదేశాల సుందరీకరణ, వాకింగ్ ట్రాక్‌లు, వీక్షణ స్థలాలు, పార్కింగ్ సదుపాయాలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, దిశా సూచిక బోర్డులు, విద్యుత్ వెలుగులు, పిల్లల వినోద సదుపాయాలు, భద్రతా చర్యలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.నర్సాపూర్ అర్బన్ పార్క్ మరియు పార్క్ కాటేజీలను కుటుంబ పర్యాటకానికి, వివాహ, వినోద కార్యక్రమాలకు అనువుగా అభివృద్ధి చేయడంతో పాటు, వెంకట్రావుపేట కోట, మెదక్ ఖిల్లా చారిత్రక ప్రాధాన్యతను దేశ విదేశాల పర్యాటకులకు చేరువ చేసే విధంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా టూరిజం శాఖ వారికి సూచించడం జరిగిందన్నారు.ఈ పరిశీలనలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ గంగాల, ఇ.డి.యం. సందీప్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్. అధికారులు, పర్యాటక శాఖ ప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం.

- ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేట్ స్థాయికి తీసుకెళ్తాం..
- రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు.



మెదక్ జూలై 16(సిరి న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య, వైద్యం, అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.గురువారం మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి రాజ్ వైస్ చైర్మన్ దొంతి నరేశ్ గౌడ్ లతో కలిసి నియోజకవర్గంలో పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొన్నారు.మెదక్ పట్టణంలోని 12వ వార్డులో ఉన్న టీజీటీడబ్ల్యూయూఆర్జేసీ (బాలికల) కళాశాలలో సుమారు రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. విద్యార్థినుల సౌకర్యార్థం నిర్మించనున్న హాస్టల్ భవనం, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, సీసీ రోడ్లు, యార్డ్ లైటింగ్ వంటి మౌలిక వసతుల పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ "ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు.ప్రభుత్వ కళాశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా అభివృద్ధి చేయడానికి సీఎం నాయకత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని సూచించారు.మెదక్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

ఆడ బిడ్డల పెళ్లిలకు ఆర్థిక భరోసా

పాపన్నపేట ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.పేద,మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు.పొడ్చన్ పల్లి గ్రామంలో మత్స్యకార సంఘ సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లను ప్రారంభించి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా మైనారిటీ చైర్మన్ సుఫీ జానీ,కౌన్సిలర్లు అనీస్ ఫాతిమా, మన్సూర్,హరిత, గంట సంపత్, శివరామకృష్ణ, గౌస్, నర్సింలు, కో-ఆప్షన్ సభ్యుడు తాహెర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, నాయకులు చంద్రపాల్,రాగి అశోక్, భూపతి రాజు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





హేమచల లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నా మంత్రి సీతక్క

- త్వరలో స్వామి వారి దర్శనానికి రానున్న సీఎం రేవంత్ రెడ్డి..
- భక్తులకు మెరుగైన సౌకర్యాలే లక్ష్యంగా ప్రణాళిక ఏర్పాటు చేస్తాం..
- రానున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం..
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ



ములుగు జిల్లా ప్రతినిధి, జూలై 16, (సిరి న్యూస్) :

ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో స్వయంభూగా వెలసిన రెండవ యాదాద్రిగా పెరుగంచిన శ్రీ హేమచల లక్ష్మి – నరసింహస్వామిని గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ ఈఓ బైరీ విరస్వామి అనంతరం స్వామి వారికీ పూజలు నిర్వహించిన తర్వాత స్వామి వారి చరిత్రతో పాటు ఆలయ విశిష్టతను మంత్రికి వివరించారు. అదేవిధంగా దేవాలయ అభివృద్ధి కోసం జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయగా మంత్రి సీతక్క హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న స్వామివారి కళ్యాణం దృష్టిలో పెట్టుకొని మల్లూరు హేమచల క్షేత్రం అన్ని విధాలుగా అభివృద్ధి చేసేలా మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరుగుతుందని తెలియజేస్తూ, ఆలయంకు వచ్చే భక్తులకు అవసరం అయ్యే అన్ని సౌకర్యాలు సమకూర్చే విధంగా 3 కోట్ల రూపాయలతో దేవస్థాన అభివృద్ధి కోసం కళ్యాణ మండపం, అన్నదాన సత్రం, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటుగా వివిధ కార్యక్రమాలకు ఎస్టిమేట్ వేయాలని కార్యని ర్వాహణ అధికారికి క్షుణ్ణంగా వివరించాలని తెలిపారు. అదేవిధంగా కోమటి పల్లిలోని ముక్కుడు పోచమ్మ తల్లి ఆలయం వద్ద భక్తుల కోసం పెద్ద పెద్ద షెడ్డు నిర్మాణం కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా ఏటూరునాగారం నుండి బూర్గంపహాడ్ వరకు సుమారుగా 41 కోట్ల రూపాయలు రోడ్డు మంజూరు అయ్యింది. అదేవిధంగా కోమటిపల్లి నుండి కటాపూర్ వరకు కూడా బీట్ రోడ్డు మంజూరు అయ్యింది త్వరలోనే టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అవుతుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పి సుదీర్ రామ్నాథ్ కేకన్, ములుగు డీఎఫ్ఓ వికాస్ మినా, ఏటూరునాగారం ఐటీడీఏ పిఓ లెనిన్ వత్సల్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, ఏఎస్పీ మనన్ బట్, పిఆర్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు, తహసీల్దార్ తోట రవీందర్, ఎంపిడిఓ భద్రు, మల్లూరు దేవస్థానం ఈవో విరస్వామి, ఆత్మ జిల్లా డైరెక్టర్లు గాదె శ్రవణ్ కుమార్, రేవంత్ యాదవ్, జిల్లా, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శోభాయమానంగా జగన్నాథుని రథయాత్ర

- ఇస్నాపూర్‌లో మారుమోగిన జగన్నాథ నామస్మరణ – వేలాదిగా తరలివచ్చిన భక్తులు

పటాన్‌చెరు, జూలై 16,(సిరి న్యూస్):

ఇస్నాపూర్‌లోని శ్రీ జగన్నాథ స్వామి దేవాలయంలో గురువారం నిర్వహించిన జగన్నాథుని రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి నామస్మరణతో ఇస్నాపూర్ ప్రాంతమంతా మారుమోగగా, వేలాది మంది భక్తులు రథయాత్రలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు ఒడిశా రాష్ట్రానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రథయాత్రను విజయవంతం చేశారు. జగన్నాథ స్వామివారి రథాన్ని భక్తులు జై జగన్నాథ్ నినాదాల మధ్య భక్తిపూర్వకంగా లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు దేవాలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కమిటీ సభ్యులు తాగునీరు, వైద్య సదుపాయాలు, క్యూలైన్లు తదితర ఏర్పాట్లు చేశారు. అలాగే భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దేవాలయం నుంచి జాతీయ రహదారి వరకు సాగిన రథయాత్ర భక్తి పారవశ్యంతో శోభాయమానంగా కొనసాగి, అనంతరం తిరిగి దేవాలయానికి చేరుకోవడంతో ముగిసింది.రథయాత్ర సందర్భంగా పటాన్‌చెరు పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

కంటి సమస్యల పరిష్కారానికి ఉచిత కంటి పరీక్షల శిబిరం

- 11వ వార్డులో 56 మందికి పరీక్షలు
- ఏడుగురికి ఉచిత శస్త్రచికిత్స

హుస్నాబాద్ ప్రతినిధి, జూలై 16, (సిరి న్యూస్):

ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, కంటి సమస్యలకు సకాలంలో చికిత్స అందించాలనే ఉద్దేశంతో శరత్ మ్యాక్స్ విజన్ సహకారంతో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించినట్లు 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ తెలిపారు. గురువారం పట్టణంలోని 11వ వార్డులో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో మోరే సందీప్ కుమార్, నేత్ర వైద్య నిపుణురాలు అనూష, సీహెచ్‌డబ్ల్యూ సదానందం ఆధ్వర్యంలో మొత్తం 56 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. శస్త్రచికిత్స అవసరమైన ఏడుగురికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు వైద్య బృందం వెల్లడించింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ వరప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవాలని, ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ రవీందర్, కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష సాగర్, బూరుగు లత కృష్ణస్వామి, కొండ రజిత సతీష్, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, కేశవేణి రమేష్, బొల్లి శ్రీనివాస్, వైద్యం కిరణ్, గాదపాక రవీందర్, బత్తుల సరూప రవీందర్, గోపగోని శోభన్, కో-ఆప్షన్ సభ్యుడు హసన్, శరత్ మ్యాక్స్ విజన్ అసిస్టెంట్ మేనేజర్ ముసిపట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

అభినవ భగీరథుడు మంత్రి తుమ్మల

- కేసీఆర్ ను సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఒప్పించడంలో, రేవంత్ క్యాబినెట్ లో సీతారామ ప్రాజెక్ట్ కల సాకారం చేయడంలో, రాజీవ్ లింక్ కెనాల్ తో గోదారమ్మ కృష్ణమ్మ సంగమం చేయడంలో, యాతాలకుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి కి గోదావరి నీళ్ళు తరలించడంలో, జూలూరుపాడు టన్నెల్ ద్వారా పాలేరు కు సీతారామ నీళ్ళు మళ్ళించడంలో, సీతారామ ప్రాజెక్ట్ తన జీవిత సాఫల్యం అంటూ, సీతారామ ప్రాజెక్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వర ప్రదాయిని అన్న మంత్రి తుమ్మల
- సీఎం రేవంత్ చేతుల మీదుగా ఆగస్ట్ 15, 2024 న సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం చేయించిన మంత్రి తుమ్మల

దమ్మపేట, జూలై16, (సిరి న్యూస్):

తలాపున గోదావరి పారుతున్నా.... బీడు బారిన భూములు....సాగు నీటి కోసం దశాబ్దాలుగా రైతన్నల ఎదురుచూపులు. కళ్లెదుటే పంటలు ఎండిపోయి కరువు రక్కసి కోరల్లో రైతులు ఉరి కొయ్యలకు వేలాడు తుంటే చలించి పోయి దశాబ్దాల సాగునీటి కలను సాకారం చేయడానికి ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో నాడు మంత్రి గా సీతారామ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేసిన తుమ్మల నాగేశ్వరరావు. కానీ నాడు ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్ట్ ప్రతి పాదనలకే పరిమితం కాగా, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తో తుమ్మల సాన్నిహిత్యం సీతారామ ప్రాజెక్ట్ కు పునాది పడింది. కేసీఆర్ గత పాలనలో నత్తనడకన సాగిన సీతారామ ప్రాజెక్ట్ పనులు, కాంగ్రెస్ అధికారం లోకి రావడం రేవంత్ క్యాబినెట్ లో తుమ్మల మంత్రిగా ఉండటంతో మళ్లీ సీతారామ ప్రాజెక్ట్ పనులు పుంజుకున్నాయి. తన రాజకీయ జీవిత సాఫల్యం సీతారామ ప్రాజెక్ట్ తో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమేనని మంత్రి తుమ్మల పట్టుదలగా తీసుకోగా 2024 ఆగస్ట్ 15 న సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం చేశారు. సీతారామ ప్రాజెక్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే వరప్రదాయని ప్రాజెక్ట్ కు ఎలా రూపకల్పన జరిగిందో చూస్తే తలాపునే గోదావరి పరవళ్లు తొక్కుతూ వందల టీఎంసీల నీరు సముద్రం పాలవుతుంటే మరోపక్క లక్షల ఎకరాలు సాగునీరు లేక బీడు పడగా, వర్షాధారంగా సాగు చేసే రైతులకు సాగు నీరు లేక కళ్లెదుటే చేతికందిన పంటలు ఎండిపోతుంటే, ఆరుగాలం రెక్కల కష్టం చమటోడ్చి సాగు చేస్తే తీరా పంట చేతి కందక చేసిన అప్పులు ఎలా తీర్చేదనే బెంగతో రైతన్నలు ఉరి కోయ్యలకు వేలాడటం, పురుగు మందులు తాగి పొలంలోనే ప్రాణాలు తీసుకునే ఘటనలు ఎన్నో. నాడు తెలుగుదేశం పాలనలో జిల్లా నుంచి మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు సాగు నీటి కోసం రైతుల కష్టాలు చూసి స్వయాన రైతు బిడ్డ, రైతు ఆయన తుమ్మల పదవులు శాశ్వతం కాదు పది తరాలు గుర్తుండేలా సాగు నీటి కష్టాలు తీర్చి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్య శ్యామలం చేయడానికి గోదావరి జలాలు శ్రీ రామ రక్ష అని భావించి, నాడే సీతారామ ప్రాజెక్ట్ కు రూపకల్పన చేశారు కానీ నిధులు సమస్య తో ఉమ్మడి రాష్ట్రంలో సాధ్యం కాలేదు.

కేసీఆర్ తో తుమ్మల సానిహిత్యం...సీతారామ ప్రాజెక్ట్ కు పునాది

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి 2014 ఎన్నికల్లో తుమ్మల ఓటమి చెందారు. కానీ కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి చెందాలంటే పాలన అనుభవం పరిపాలన దక్షత మెండుగా ఉండి, తనకు తుమ్మల ఎంతో ఆత్మీయుడవడం తో కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తుమ్మలకు ఏకంగా మంత్రి పదవి ఇచ్చారు. దాంతో తుమ్మల మంత్రిగా పదవులు కంటే ప్రజా ప్రయోజనం కలిగే పనులు చేయాలనే సంకల్పంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి కష్టాలు తీరాలంటే, బీడు బారిన భూముల్లో పచ్చని పంటలు పండాలంటే సాగు నీటి ప్రాజెక్ట్ ఎంతో అవసరమని గోదావరి జలాలను లిఫ్ట్ చేసే ప్రాజెక్ట్ కు తుమ్మల తనకున్న అనుభవంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను ఎలా కాల్వల్లో పారించాలో తుమ్మల ప్రతిపాదనలు చేశారు. సాగు నీటి ప్రాజెక్ట్ లతో తెలంగాణ కోటి ఎకరాల మాగాణం చేయాలనే సంకల్పంతో ఉన్న కేసీఆర్ తుమ్మల ప్రతిపాదనలకు ఆమోదం తెల్పి ప్రాజెక్ట్ పేరును శ్రీ రాముడు కొలువైన ప్రాంతం భద్రాచలం కావడంతో సీతారామ ప్రాజెక్ట్ గా కేసీఆర్ నామకరణం చేసారు.

సీతారామ ప్రాజెక్ట్ కు 2016 పిభ్రవరి 16 న సీఎం కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం రోళ్లపాడు వద్ద శంకుస్థాపన చేశారు

గోదావరి నదిపై దుమ్ముగూడెం వద్ద కాటన్ నిర్మాణం చేసిన ఆనకట్ట కు దిగువన సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణం చేసి 70 టీఎంసీ ల సామర్థ్యంతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలో 7 లక్షల ఎకరాలకు సాగు నీరు అందేలా ప్రాజెక్ట్ రూపకల్పన చేశారు. సీతమ్మ సాగర్ బ్యారేజ్ 36 టీఎంసీ ల సామర్థ్యంతో నిర్మాణం జరుగుతుండగా 320 మెగావాట్ల సామర్థ్యం తో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం సాగుతుంది. గోదావరి జలాలను లిఫ్ట్ చేసి స్టోర్ చేసేందుకు రిజర్వాయర్లు నిర్మాణం చేశారు. ప్రాజెక్ట్ లో బీ.జీ కొత్తూరు, పూసుగూడెం, కమలాపురం మూడు పంప్ హౌస్ లు ఏర్పాటు చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం 8 వేల కోట్లు పైగా ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ఖర్చు చేశారు. గతంలో కేసీఆర్ క్యాబినెట్ లో మంత్రిగా తుమ్మల ఉన్న సమయంలో వారానికి ఓ సారి ప్రాజెక్ట్ పనులను పర్యవేక్షించేవారు. కానీ 2018 ఎన్నికల్లో తుమ్మల ఓటమితో సీతారామ ప్రాజెక్ట్ కు నిర్లక్ష్యం గ్రహణం పట్టింది.

రేవంత్ క్యాబినెట్ లో మంత్రి గా తుమ్మల..సీతారామ ప్రాజెక్ట్ పై స్పెషల్ ఫోకస్

గత కేసీఆర్ పాలనలో నత్తనడకన సాగిన సీతారామ ప్రాజెక్ట్ పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం లో మంత్రిగా అవకాశం రావడం తో తుమ్మల మళ్లీ సీతారామ ప్రాజెక్ట్ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ను సస్య శ్యామలం చేయాలనే పట్టుదలతో ఉన్నారు మంత్రి తుమ్మల సీతారామ ప్రాజెక్ట్ పూర్తి అవ్వాలంటే డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణం చేయాలి దాంతో నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ వద్ద మంత్రి తుమ్మల ప్రతిపాదన చేశారు. కొంత మంది సొంత పార్టీవారు అడ్డుపడినప్పటికీ రైతాంగం మేలు కోసం సీఎం రేవంత్ పెద్ద మనస్సు తో 13,058 కోట్ల నుంచి 19,325 కోట్ల నిధులు పెంచేందుకు సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపారు.గోదావరి కృష్ణా నదుల అనుసంధానం గా రాజీవ్ లింక్ కెనాల్, సాగర్ ఆయకట్టు కు భరోసా గా నిలిచింది రాజీవ్ లింక్ కెనాల్. మంత్రి తుమ్మల ఎంతో దార్శనికత తో రూపకల్పన చేసిన రాజీవ్ లింక్ కెనాల్ వంద కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మాణం చేశారు సాగర్ ఆయకట్టుకు నీటి ఎద్దడి తో రైతాంగం ఆందోళనలో ఉంటే గోదావరి జలాలు 1600 క్యూసెక్కుల నీరు వైరా రిజర్వాయర్ కు చేరాయి. లక్షా పాతిక వేల ఎకరాల్లో ఆయకట్టుకు సీతారామ ప్రాజెక్టు రాజీవ్ లింక్ కెనాల్ భరోసాగా నిలవగా రైతాంగం మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి పై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చరిత్రలో నిలిచేలా సీఎం రేవంత్ రెడ్డి....మంత్రి తుమ్మల

సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం అయ్యేలా దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తే సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల చరిత్రలో అభినవ భగీరథులుగా నిలుస్తారని రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పులుల సంరక్షణ కేంద్రాల గురించి మీకు తెలుసా?

భారతదేశంలోని పులుల సంరక్షణ కేంద్రాలు 1973లో ఏర్పాటయ్యాయి మరియు నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీచే నిర్వహించబడే ప్రాజెక్ట్ టైగర్ ద్వారా పాలించబడుతుంది. ఈ రోజు వరకు, భారతదేశంలో 53 రక్షిత ప్రాంతాలు టైగర్ రిజర్వ్‌లుగా గుర్తించబడ్డాయి. ప్రపంచంలోని 80 శాతం పులులకు భారతదేశం నిలయం. 2006లో, 1,411 పులులు ఉండగా, 2010లో 1,706, 2014లో 2,226 మరియు 2018లో 2,967కి పెరిగింది. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ మరియు గ్లోబల్ టైగర్ ఫోరమ్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అడవి పులుల సంఖ్య 2010లో 3,159 నుండి 2016లో 3,890 కి పెరిగింది. గడువు కంటే నాలుగు సంవత్సరాల ముందే పులుల సంఖ్యను రెట్టింపు చేయాలనే లక్ష్యాన్ని భారత్ సాధించింది.



లక్ష్యాలు

71,027.1 km2 (27,423.7 sq mi) డిక్లేర్డ్ రిజర్వ్‌లు "భారతదేశంలో పరిరక్షణపై ఆధారపడిన బెంగాల్ పులుల యొక్క ఆచరణీయ జనాభా నిర్వహణను నిర్ధారించడానికి" రాష్ట్ర అటవీ శాఖలచే నిర్వహించబడుతున్నాయి. పులులు వాటి శాస్త్రీయ, ఆర్థిక, సౌందర్య, సాంస్కృతిక మరియు పర్యావరణ విలువల కోసం మరియు ప్రయోజనం, విద్యా ప్రయోజనాల కోసం జాతీయ వారసత్వంగా జీవసంబంధ ప్రాముఖ్యత కలిగిన అన్ని కాలాల కోసం సంరక్షించబడతాయి.

పులుల జనాభా అంచనా

2018 నుండి 2022 వరకు జనాభా 200 పెరిగింది. భారతదేశంలో ప్రస్తుత పులుల జనాభా 3,167, 2018లో 2,967గా ఉంది. వృద్ధి రేటు 2014 2018లో దాదాపు 33% నుండి నాలుగు సంవత్సరాలలో 2018 నుండి 2022 వరకు 6.7%కి తగ్గింది. శివాలిక్ కొండలు మరియు గంగా మైదానాలలో పులుల జనాభాలో గణనీయమైన పెరుగుదల ఉంది, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మరియు తెలంగాణలలో పులుల ఆక్రమణ తగ్గుముఖం పట్టింది. ఈశాన్య కొండలు మరియు బ్రహ్మపుత్ర మైదానాలలో కెమెరా ట్రాప్‌ల ద్వారా చిత్రించబడిన 194 పులులు ఉన్నాయి మరియు ఈ ప్రాంతంలోని నీలగిరి క్లస్టర్ ప్రపంచంలోనే అతిపెద్ద పులుల జనాభాగా ఉంది, ఇది పొరుగు ప్రాంతాలలో పులుల వలసరాజ్యానికి గణనీయంగా దోహదపడింది.

2018 సంవత్సరం నాటికి, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ ప్రకారం, భారతదేశంలో కేవలం 2,967 పులులు మాత్రమే ఉన్నట్లు అంచనా వేసింది. 2010 నేషనల్ టైగర్ అసెస్‌మెంట్ భారతదేశంలో మొత్తం పులుల జనాభా 1,706గా అంచనా వేసింది. పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ ప్రకారం, భారతదేశంలో పులుల జనాభా 2010 అంచనాతో పోలిస్తే 30.5% పెరుగుదలతో 2014లో 2,226గా ఉంది.

201011లో, నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (NTCA) వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (WII) భాగస్వామ్యంతో దేశంలోని 53 టైగర్ రిజర్వ్‌ల స్వతంత్ర నిర్వహణ ప్రభావ మూల్యాంకనాన్ని (MEE) చేపట్టింది. నిల్వలను నాలుగు ప్రధాన వర్గాలుగా వర్గీకరించారు. మధ్యప్రదేశ్‌లో అత్యధిక సంఖ్యలో పులులు (526) 1.5 సంవత్సరాల వయస్సు 408 కంటే ఎక్కువ పెద్ద పిల్లలు ఉన్నాయి. ఉత్తరాఖండ్ (442), కర్ణాటక (524), తమిళనాడు (229), మహారాష్ట్ర (190), అస్సాం (167), కేరళ (136) మరియు ఉత్తరప్రదేశ్ (117) ముఖ్యమైన జనాభా కలిగిన ఇతర రాష్ట్రాల్లో ఉన్నాయి.

పులుల సంరక్షణ చట్టం

నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ (NTCA) వన్యప్రాణుల (రక్షణ) చట్టం, 1972లోని సెక్షన్ 38 L (1) ప్రకారం ఏర్పాటు చేయబడింది. ఇంకా, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 38 L, సబ్ సెక్షన్ 2 ప్రకారం, అధికారం మంత్రిని కలిగి ఉంటుంది పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ (ఛైర్‌పర్సన్‌గా), పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖలో రాష్ట్ర మంత్రి (వైస్‌ఛైర్‌పర్సన్‌గా), ముగ్గురు పార్లమెంటు సభ్యులు, కార్యదర్శి, పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వ శాఖ మరియు ఇతర సభ్యులు ఉంటారు

గురు ఘాసిదాస్ నేషనల్ పార్క్

విభజించబడటానికి ముందు మధ్యప్రదేశ్‌లోని సంజయ్ నేషనల్ పార్క్‌లో ఒక విభాగం. భారతదేశంలో ఆసియాటిక్ చిరుత యొక్క చివరి ఆవాసంగా, గురు ఘాసిదాస్ నేషనల్ పార్క్ గుర్తించదగినది. కొత్త టైగర్ రిజర్వ్ పులులకు బాంధవ్‌ఘర్ మరియు పలమావు (జార్ఖండ్) (మధ్యప్రదేశ్) మధ్య ప్రయాణించడానికి మార్గాన్ని అందిస్తుంది. భోరండియో WLSని టైగర్ రిజర్వ్‌గా మార్చడానికి కూడా ఒక ప్రణాళిక ఉంది. ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి టైగర్ రిజర్వ్ మరియు మధ్యప్రదేశ్‌లోని కన్హా టైగర్ రిజర్వ్ భోరమడియోచే అనుసంధానించబడ్డాయి.

భారతదేశంలో అతిపెద్ద టైగర్ రిజర్వ్

నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ భారతదేశంలోనే అతిపెద్ద టైగర్ రిజర్వ్. ఈ రిజర్వ్ ఐదు జిల్లాలు, కర్నూలు జిల్లా, ప్రకాశం జిల్లా, గుంటూరు జిల్లా, నల్గొండ జిల్లా మరియు మహబూబ్ నగర్ జిల్లాలలో విస్తరించి ఉంది. టైగర్ రిజర్వ్ యొక్క మొత్తం వైశాల్యం 3,728 కిమీ2 (1,439 చదరపు మైళ్ళు).

భారతదేశంలోని భవిష్యత్ పులుల సంరక్షణ కేంద్రాలు

ప్రస్తుతం ఉన్న రిజర్వ్‌లతో పాటు, మధ్యప్రదేశ్‌లోని రతపాని టైగర్ రిజర్వ్ మరియు ఒడిశాలోని సునాబేడ టైగర్ రిజర్వ్ అనే రెండు కొత్త టైగర్ రిజర్వ్‌ల ఏర్పాటుకు నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ సూత్రప్రాయ ఆమోదం పొందింది. కుద్రేముఖ్ నేషనల్ పార్క్‌ను టైగర్ రిజర్వ్‌గా ప్రకటించేందుకు తుది ఆమోదం లభించింది. ఉత్తరప్రదేశ్‌లోని సుహెల్వా అభయారణ్యం, గోవాలోని మహదేయ్ అభయారణ్యం, అరుణాచల్ ప్రదేశ్‌లోని దిబాంగ్ వన్యప్రాణుల అభయారణ్యం మరియు కర్ణాటకలోని కావేరిఎంఎం కొండలు: కింది ప్రాంతాలను టైగర్ రిజర్వ్‌లుగా ప్రకటించడానికి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించబడింది.

భారతదేశంలో 54వ టైగర్ రిజర్వ్

టామోర్ పింగ్లా వన్యప్రాణుల అభయారణ్యం మరియు గురు ఘాసిదాస్ నేషనల్ పార్క్‌ల సంయుక్త భూములను టైగర్ రిజర్వ్‌గా గుర్తించాలన్న ఛత్తీస్‌గఢ్ అభ్యర్థనను NTCA యొక్క సాంకేతిక కమిటీ అక్టోబర్ 2021లో ఆమోదించింది. 1972 వన్యప్రాణుల (రక్షణ) చట్టం నిబంధనల ప్రకారం, NTCA అప్లికేషన్‌కు అధికారం ఇచ్చింది. గురు ఘాసిదాస్ NP మరియు టామోర్ పింగ్లా WLS, ఇది వరుసగా 1,440 మరియు 608 చదరపు కిలోమీటర్లు. 2011లో సర్గుజా జమ్‌హూర్ ఎలిఫెంట్ రిజర్వ్‌కు టామోర్ పింగ్లా వన్యప్రాణుల అభయారణ్యం జోడించబడింది.

ప్రాముఖ్యత

20వ శతాబ్దం ప్రారంభం నుంచి పులుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. ఒక నివేదిక ప్రకారం, పులులు వాటి పూర్వ పరిధిలో 93% కోల్పోయాయి. ప్రకారం, ప్రపంచంలోని పులులలో 70% పైగా భారతదేశంలోనే ఉన్నాయి. భారతీయ సంస్కృతి పులులకు అధిక విలువనిస్తుంది. పర్యావరణ వ్యవస్థలో అగ్ర ప్రెడేటర్‌గా, దాని వైవిధ్యం మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పులులు చాలా అవసరం. పులుల ఆవాస పరిరక్షణ మరియు రక్షణ నదులు మరియు ఇతర నీటి సరఫరాల సంరక్షణ, నేల కోతను తగ్గించడం మరియు పరాగసంపర్కం మరియు నీటి పట్టిక నిలుపుదల వంటి పర్యావరణ సేవలను మెరుగుపరచడం వంటి అనేక రకాల పర్యావరణ వ్యవస్థ సేవలకు ప్రయోజనం చేకూరుస్తుంది....

మష్రూమ్స్ తినడం వల్ల అద్భుత లాభాలు

బరువు తగ్గడం..
పుట్టగొడుగులు తినడం వల్ల బరువు తగ్గుతారు. పుట్టగొడుగుల్లో ఉప్పు వేయాల్సిన అవసరం ఉండదు. దీని వల్ల బ్లడ్ ప్రెజర్ కూడా తగ్గుతుంది.

బీపి తగ్గడం..
పుట్టగొడుగుల్లో పొటాషియం, మినరల్స్, ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి బీపిని కంట్రోల్ చేస్తాయి. అంతేకాకుండా, వీటిని తీసుకోవడం వల్ల కార్డియోవాస్క్యులర్ సమస్యలు తగ్గుతాయి.

హార్ట్ హెల్త్..
పుట్టగొడుగుల్లో ప్లాంట్ బేస్డ్ కాంపౌండ్స్ ఉంటాయి. ఇవి రక్తనాళాలని మెరుగ్గా చేసి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందులో సోడియం లెవల్స్, కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. ఇవన్నీ కూడా గుండె ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి.

మష్రూమ్స్ రెగ్యులర్‌గా తినడం వల్ల ఎన్నో అద్భుత లాభాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల బ్రెయిన్ హెల్త్ బాగుంటుంది. వీటితో పాటు మరిన్ని లాభాలు కూడా ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి. పుట్టగొడుగుల్లో విటమిన్ డి2, విటిమిన్ డిలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఎముకలు, కండరాలని బలంగా చేస్తాయి. విటమిన్ డి లోపంతో బాధపడేవారు. వీటిని హ్యాపీగా తీసుకోవచ్చు.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.

www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

సిరి

People's Voice వార్తపత్రిక

శుక్రవారం

జూలై-17-2026

సంపుటి (Volume) : 2

సంచిక (Issue) 187

MEDAK, SANGAREDDY, SIDDIPET


పేజీలు : 4

ఆధారాలు మా చేతిలో ఉన్నాయి

- అబద్ధాలు చెప్పేవారు ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- రామాయంపేట ఫ్లైఓవర్ కోసం మొదటి నుంచి పోరాటం చేసింది బిజెపి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి వినతి పత్రం ఇచ్చింది ఎంపీ రఘునందన్
- ఆ తర్వాత ఒత్తిడి కారణంగానే డిపి సిద్ధమైంది
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు

3





కన్జర్వేషన్ జోన్‌లో అక్రమ కట్టడాల జోరు!

చట్టాలు సైలెంట్.. బిల్డర్లు వైలెంట్

- అమీన్‌పూర్ టీచర్ కాలనీ వెనుక అక్రమాలు
- మామూళ్ల మాయ...గ్రీన్ జోన్ మాయం
- నో పర్మిషన్... ఫుల్ కన్స్ట్రక్షన్
- గ్రీన్ జోన్ మింగేస్తున్నా అడిగే నాధుడే లేడా?
- పాత పర్మిషన్ల ముసుగులో దందా
- టౌన్ ప్లానింగ్ ఏసీపి నిశ్శబ్దం వెనుక అంతర్యమేమిటి?
- ఆకుపచ్చని జోన్లో అక్రమ కాంక్రీట్ వనం
- అధికారుల అలసత్వంతో జోన్ల విధ్వంసం

అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని టీచర్స్ కాలనీ వెనకాల పలు సర్వే నంబర్లలో ఉన్న కన్జర్వేషన్ జోన్ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీ అపార్ట్మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. గతంలో మున్సిపాలిటీగా ఉన్నప్పుడు నిబంధనల లూపోల్స్ ఉపయోగించి పొందిన పాత భవన అనుమతులను అడ్డుపెట్టుకుని ప్రస్తుతం కన్జర్వేషన్ జోన్ పరిధిలోకి వచ్చినప్పటికీ బిల్డర్ యధేచ్ఛగా పనులు సాగిస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం కన్జర్వేషన్ రక్షిత జోన్‌గా మారిన తర్వాత ఎలాంటి భారీ శాశ్వత కట్టడాలు చేపట్టడానికి వీల్లేదు. పాత పర్మిషన్లు ఉన్న కూడా పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం ఈ జోన్ లో పనులను తక్షణమే నిలిపివేసే అధికారం జిహె చ్ఎంసి అధికారులకు ఉన్నది. రెవిన్యూ అధికారులు భూమి యొక్క కేటగిరి ల్యాండ్ యూస్ మారకుండా చూడటం, నిషేధిత పరిధిలో పనులు జరుగుతుంటే పంచ నామా నిర్వహించి పనులను ఆపే అధి కారం స్థానిక తహసిల్దార్ కు ఉంటుంది. అయినా అధికారులు ఎవ్వ రూ పట్టించుకోకపోవడంతో బిల్డర్లు రెచ్చిపోతున్నారు.

4

ఆమీన్ పూర్, జులై 16 (సిరి న్యూస్) :



3

స్టేషన్ మెరిసే ఎస్సీ మనసు మురిసే!

- పనితీరులో జిన్నారం సర్కిల్ నెంబర్ వన్
- పర్యటనలో కొనియాడిన ఎస్పీ
- లాటి పట్టుకున్న చేతులతో స్టేషన్ను నందనవనంగా మార్చేశారు!

జిన్నారం, జూలై 16 (సిరిన్యూస్) :
జిన్నారం పురపాలిక పరిధిలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంను గురువారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తనిఖీ చేపట్టారు. నందనవనంగా మారిన ఠానా కేవలం పోలీస్ స్టేషన్' లా కాకుండా, ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని చెట్లతో నందనవనంలా తీర్చిదిద్దిన ఆవరణను చూసి ఎస్పీ ఫిదా అయ్యారు.

శభాష్..తూప్రాన్ పోలీస్!

50 కిలోల గంజాయి రవాణా కేసులో పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్



2

తూప్రాన్, జులై 16 (సిరి న్యూస్) :
తూప్రాన్ పోలీ సులు శభాష్ అనిపించుకునేలా విధి నిర్వహణ చేపట్టారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవ త్సరం అక్టోబర్ 23న నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో పరారీలో ఉన్న నిందితుడు హైదరాబాద్ ఫలక్నుమాకు చెందిన జహాంగీర్ ఖాన్ అనే వ్యక్తిని తూప్రాన్ పోలీసులు అరెస్ట్ చేశారు.



ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులే

సమావేశాలకు దూరమైతే అభివృద్ధి ఎలా?

మున్సిపల్ సర్వసభ్య సమావేశాలకు కౌన్సిలర్ల గైర్హాజరుపై ప్రజల్లో చర్చ

- అభివృద్ధి అంశాలపై ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి
- గుమ్మడిదల మున్సిపాలిటీలో అభివృద్ధి ప్రశ్నార్థకం
- 44 అభివృద్ధి అంశాలను చర్చించిన సర్వసభ్య సమావేశం
- 14 మంది ప్రజాప్రతినిధుల గైర్హాజరు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వార్డు ప్రజల డిమాండ్

2

50 కిలోల గంజాయి రవాణా కేసులో పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్

శభాష్.. తూప్రాన్ పోలీస్!

తూప్రాన్, జులై 16 (సిరి న్యూస్) : తూప్రాన్ పోలీసులు శభాష్ అనిపించుకునేలా విధి నిర్వహణ చేపట్టారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సరం అక్టోబర్ 23న నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో పరారీలో ఉన్న నిందితుడు హైదరాబాద్ ఫలక్నుమాకు చెందిన జహాంగీర్ ఖాన్ అనే వ్యక్తిని తూప్రాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు గతంలో చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడుతూ గంజాయి అక్రమ రవాణా విక్రయాలు చేస్తుండగా హైదరాబాద్ కు చెందిన పలువురు సహచరులతో కలిసి నాగ్‌పూర్ నుండి సుమారు 50 కిలోల గంజాయిని కొనుగోలు చేసి కిరాయి కారులో హైదరాబాద్‌కు తరలించే ప్రయత్నం చేసినట్లు విచారణలో వెల్లడించాడు. గత అక్టోబర్ 22న రాత్రి తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసుల నుండి తప్పించుకోవడానికి కారును వేగంగా టోల్ బారియర్‌ను ఢీకొట్టడంతో కారు బోల్తా పడిన ఘటనలో కొందరు నిందితులు పోలీసులకు చిక్కగా జహాంగీర్ ఖాన్ తో పాటు మరి కొందరు పరారయ్యారు. పరారీలో ఉన్న జహాంగీర్ ఖాన్ ఇటీవల మరో గంజాయి కేసులో జైలుకు వెళ్లి 12 రోజుల క్రితం విడుదలైనట్లు తెలిసింది. మళ్లీ నాగ్‌పూర్ కు వెళ్లి గంజాయి తీసుకురావడానికి వెళుతున్న సమయంలో గురువారం తూప్రాన్ శివారులోని ఓ ధాబా హోటల్ వద్ద పోలీసులు నిందితుడు జహాంగీర్ ఖాన్ ను అదుపులోకి తీసుకొని న్యాయస్థానం ఎదుట హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు. ఈ కేసులో మిగిలిన అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసును ఛేదించిన తూప్రాన్ పోలీసు బృందాన్ని డీఎస్పీ నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో సీఐ వెంకట రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐ గంగరాజు హెడ్ కానిస్టేబుళ్లు ఎల్లయ్య, క్రిష్ణ, సురేష్, రవి, సతీష్ సమర్థవంతంగా పని చేసి నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాసరావు అభినందిస్తూ పోలీస్ శాఖ తరపున తగిన రివార్డు అందిస్తామని చెప్పారు.



ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులే సమావేశాలకు దూరమైతే అభివృద్ధి ఎలా?

- అభివృద్ధి అంశాలపై ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి
- గుమ్మడిదల మున్సిపాలిటీలో అభివృద్ధిపై ప్రశ్నార్థకం
- 44 అభివృద్ధి అంశాలను చర్చించిన సర్వసభ్య సమావేశం
- 14 మంది ప్రజాప్రతినిధుల గైర్హాజరు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని వార్డు ప్రజల డిమాండ్
- వ్యక్తిగత విభేదాలకు అభివృద్ధిని బలిచేయొద్దంటూ ప్రజల ఆగ్రహం


మున్సిపల్ సర్వసభ్య సమావేశాలకు కౌన్సిలర్ల గైర్హాజరుపై ప్రజల్లో చర్చ



గుమ్మడిదల, జూలై 16(సిరి న్యూస్): గ్రామాలు, వార్డుల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే సర్వసభ్య సమావేశాలకు ప్రజాప్రతినిధులే గైర్హాజరు కావడం గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తారనే నమ్మకంతో ఎన్నుకున్న వార్డు కౌన్సిలర్లు కీలక సమావేశాలకు హాజరుకాకపోతే వార్డుల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నిస్తున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 22 మంది వార్డు కౌన్సిలర్లను ప్రజలు ఎన్నుకున్నారు. తొలి సమావేశం అనంతరం జరిగిన రెండో సర్వసభ్య సమావేశానికి 22 మంది కౌన్సిలర్లలో కేవలం 8 మంది మాత్రమే హాజరు కాగా, 14 మంది గైర్హాజర య్యారు. వార్డుల అభివృద్ధికి సంబంధించిన 44 అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండగా, పలువురు సభ్యులు హాజరు కాకపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణమైంది. మున్సిపల్ నిబంధనల ప్రకారం సభ్యులలో కనీసం మూడింట ఒక వంతు మంది హాజరైతే సమావేశం నిర్వహించవచ్చనే నిబంధనతో సమావేశాన్ని కొనసాగించి అభివృద్ధి ప్రతిపాదనలను ఆమోదించారు.

సమావేశాలకు గైర్హాజరు... ప్రజల సమస్యలకు ఎవరు జవాబు?

సర్వసభ్య సమావేశం గురించి ముందుగానే సమాచారం ఉన్నప్పటికీ కొందరు కౌన్సిలర్లు హాజరు కాకపోవడం వెనుక కారణాలేమిటని వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ప్రజల అభివృద్ధిని పక్కనపెట్టి వ్యక్తిగత, రాజకీయ విభేదాలకు ప్రాధాన్యం ఇవ్వడం సమంజసం కాదని అభిప్రాయపడుతున్నారు. ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించి నిధులు తీసుకురావాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేస్తున్నారు. గతంలో గుమ్మడిదల, బొంతపల్లి, అన్నారం, దోమడుగు, వీరన్నగూడెం గ్రామపంచాయతీలు పారిశ్రామిక ప్రాంతాలుగా ఉండటంతో పన్నుల రూపంలో అధిక ఆదాయం లభించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరిగాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు. అనంతరం ఈ ఐదు గ్రామపంచాయతీలను కలిపి గుమ్మడిదల మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు.



ప్రజల తీర్పును గౌరవించి అభివృద్ధికి సహకరించాలి

సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా పనిచేసిన వారిలో పలువురు ప్రస్తుతం కౌన్సిలర్లుగా కొనసాగుతున్నారని, ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విభేదాలను పక్కన పెట్టి ప్రతి సర్వసభ్య సమావేశానికి హాజరై వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సమావేశాలకు గైర్హాజరు కావడం వల్ల అభివృద్ధి పనులు ఆలస్యం కావడంతో పాటు ప్రజల ఆశలు నిరాశ చెందే ప్రమాదం ఉందని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన కౌన్సిలర్లపై చర్యలు తీసుకోవాలి

గుమ్మడిదల పురపాలక సంఘంలో ఈ నెల 10న నిర్వహించిన సర్వసభ్య సమావేశాన్ని తిరిగి నిర్వహించాలని సమావేశానికి గైర్హాజరు అయినా 14 మంది వార్డు కౌన్సిలర్లలో 13 మంది జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వసభ్య సమావేశాన్ని మరోసారి నిర్వహిస్తే వార్డుల్లో నెలకొన్న సమస్యలపై సమగ్రంగా చర్చించి, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై తగిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్‌ను కోరారు.

ఆధారాలు మా చేతిలో ఉన్నాయి

- అబద్ధాలు చెప్పేవారు ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- రామాయంపేట ఫ్లైఓవర్ కోసం మొదటి నుంచి పోరాటం చేసింది బిజెపి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి
- వినతి పత్రం ఇచ్చింది ఎంపీ రఘునందన్.
- ఆ తర్వాత ఒత్తిడి కారణంగానే డిపి సిద్ధమైంది.
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు





రామాయంపేట, జూలై 16(సిరి న్యూస్) రామాయంపేట ఆర్యగ్రౌండ్ వద్ద జరుగుతున్న వరుస రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఫ్లైఓవర్ నిర్మించాలని మొదటి నుంచి నిరంతరం పోరాటం చేసింది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని , మా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి వినతిపత్రం సమర్పించడం, అనంతరం నేషనల్ హైవే అథారిటీపై నిరంతరం ఒత్తిడి తీసుకురావడం వల్లే ఈ ప్రాజెక్టు ముందుకు వచ్చిందనీ బిజెపి సీనియర్ నాయకుడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు తెలిపారు. 2026 జూన్ 12న డీపీఆర్ సిద్ధమై కేంద్రానికి పంపబడిన అధికారిక పత్రాల కాపీలు మా వద్ద ఉన్నాయి. ఎవరి మాటలను నమ్మాల్సిన అవసరం లేదు. ఆధారాలతో మాట్లాడే సంస్కృతి బీజేపీది. గతంలో ప్రమాదాల నివారణకోసం నేషనల్ హైవే అథారిటీ అధికారులు నిర్మించిన రక్షణ గోడను కొందరు బీఆర్ఎస్ నాయకులు కూల్చివేసిన ఫోటోలు మా వద్ద ఉన్నాయన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అధికారులు చేపట్టిన చర్యలను అడ్డుకున్న దృశ్యాలకు సంబంధించిన ఆధారాలను అవసరమైతే ప్రజల ముందుంచడానికి మేము సిద్ధంగా ఉన్నామని, ఇప్పుడు అదే నాయకులు ఫ్లైఓవర్ కోసం తామే పోరాడామని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. డీపీఆర్ సిద్ధమై ఆ తర్వాత క్రెడిట్ కోసం రాజకీయ నాటకాలు ఆడటం వల్ల చరిత్ర మారదనీ ,నిజాలు మారవనీ, మా దగ్గర డిపిఆర్ కాఫీ ఉంది.. అధికారిక లేఖలు ఉన్నాయి. ప్రమాదాల నివారణ చర్యలను అడ్డుకున్న ఫోటోలు ఉన్నాయి. ప్రతి అంశానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. అందుకే మేము ధైర్యంగా మాట్లాడుతున్నాం. అంటూ రాగి రాములు అప్పట్లో టిఆర్ఎస్ నాయకులు ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న ఫోటోలను విడుదల చేశారు. ఎవరినీ నిరాధారంగా విమర్శించడం మా లక్ష్యం కాదు. కానీ ప్రజలను తప్పుదోవ పట్టించే అబద్ధాల ప్రచారాన్ని మాత్రం ఆధారాలతోనే తిప్పికొడతాం. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రామాయంపేట ప్రజల భద్రత కోసం ఏమి చేసిందో చెప్పాలనీ రాములు సవాల్ విసిరారు. ఇప్పుడు అన్ని ప్రక్రియలు పూర్తయిన తర్వాత క్రెడిట్ కోసం పోటీ పడటం రాజకీయ దివాళాకోరు తనానికి నిదర్శనమన్నారు. రామాయంపేట ప్రజలకు మా హామీ ఒక్కటే. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయ్యే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొన సాగిస్తుంది. అబద్ధాలపై నిజం, ప్రచారంపై ఆధారాలే గెలుస్తాయి. ఈ సందర్భంగా రామాయంపేట ప్రజల తరపున మా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని రాగి రాములు స్పష్టం చేశారు. గతంలో ప్రమాదాల నివారణ కోసం నేషనల్ హైవే అథారిటీ రామాయంపేట బైపాస్ వద్ద అడ్డంగా గోడ నిర్మించినప్పుడు బిఆర్ఎస్ నాయకులు ఆ గోడను తొలగిస్తూ అధికారులపై దౌర్జన్యం చేసింది నిజం కాదా అంటూ ఆయన ఫోటోలు విడుదల చేశారు. అందుకే ఈ రోడ్డు ప్రమాదాలకు, ఈ చావులకు కారణం బి.ఆర్.ఎస్ పార్టీ అని అన్నారు.








స్టేషన్ మెరిసే ఎస్పీ మనసు మురిసే!

- పనితీరులో జిన్నారం సర్కిల్ నెంబర్ వన్
- పర్యటనలో కొనియాడిన ఎస్పీ
- లాటి పట్టుకున్న చేతులతో స్టేషన్ను నందనవనంగా మార్చేశారు!

జిన్నారం, జూలై 16 (సిరిన్యూస్): జిన్నారం పురపాలిక పరిధిలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంను గురువారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తనిఖీ చేపట్టారు. నందనవనంగా మారిన ఠానా కేవలం పోలీస్ స్టేషన్' లా కాకుండా, ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని చెట్లతో నందనవనంలా తీర్చిదిద్దిన ఆవరణను చూసి ఎస్పీ ఫిదా అయ్యారు. ఫిర్యాదుదారులకు ఇది ఎంతో మానసిక ప్రశాంతతను ఇస్తుందని కొనియాడారు. అంతకు ముందు ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి పటాన్చెరు డీఎస్పీతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం రికార్డు గదులు, పాత ఫైలు ధూళి లేకుండా, అత్యంత ఆధునికంగా కేవలం కొన్ని సెకండ్స్ లోనే ఫైళ్లను గుర్తించేల రికార్డు గదలను పక్కాగా మెయింటైన్ చేస్తున్న విధానాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బందితో మాట్లాడుతూ యువ కానిస్టేబుల్ అన్ని రకాల విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని భవిష్యత్తులో స్టేషన్ రైటర్లుగా ఎదగాలని ఆయన సూచించారు. సైబర్ క్రైమ్ పోర్టల్, సిడిఆర్ పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైజ్ వంటి సాఫ్ట్వేర్ అప్లికేషన్ పై పూర్తిస్థాయి పట్టు సాధించి నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. విధుల నిర్వహణలో మరింత కష్టపడి పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. శాంతి భద్రతల రక్షనే కాదు పచ్చదనంలోనూ ప్రథమం జిన్నారం పోలీసులపై ప్రశంసల జల్లు కురిపించారు. సీఐ రమణారెడ్డి, ఎస్సై హనుమంతు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







కన్జర్వేషన్ జోన్‌లో అక్రమ కట్టడాల జోరు!

చట్టాలు సైలెంట్.. బిల్డర్లు వైలెంట్

- అమీన్‌పూర్ టీచర్ కాలనీ వెనుక అక్రమాలు
- మామూళ్ల మాయ...గ్రీన్ జోన్ మాయం
- నో పర్మిషన్... ఫుల్ కన్స్ట్రక్షన్
- గ్రీన్ జోన్ మింగేస్తున్నా అడిగే నాధుడే లేడా?
- పాత పర్మిషన్ల ముసుగులో దందా
- టౌన్ ప్లానింగ్ ఏసీపి నిశ్శబ్దం వెనుక అంతర్యమేమిటి?
- ఆకుపచ్చని జోన్లో అక్రమ కాంక్రీట్ వనం
- అధికారుల అలసత్వంతో జోన్ల విధ్వంసం

అమీన్ పూర్, జులై 16 (సిరి న్యూస్) : అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని టీచర్స్ కాలనీ వెనకాల పలు సర్వే నంబర్లలో ఉన్న కన్జర్వేషన్ జోన్ భూముల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీ అపార్ట్మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. గతంలో మున్సిపాలిటీగా ఉన్నప్పుడు నిబంధనల లూపోల్స్ ఉపయోగించి పొందిన పాత భవన అనుమతులను అడ్డుపెట్టుకుని ప్రస్తుతం కన్జర్వేషన్ జోన్ పరిధిలోకి వచ్చినప్పటికీ బిల్డర్ యధేచ్ఛగా పనులు సాగిస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం కన్జర్వేషన్ రక్షిత జోన్ గా మారిన తర్వాత ఎలాంటి భారీ శాశ్వత కట్టడాలు చేపట్టడానికి వీల్లేదు. పాత పర్మిషన్లు ఉన్నా కూడా పర్యావరణ పరిరక్షణ చట్టాల ప్రకారం ఈ జోన్ లో పనులను తక్షణమే నిలిపివేసే అధికారం జిహె చ్ఎంసి అధికారులకు ఉన్నది. రెవిన్యూ అధికారులు భూమి యొక్క కేటగిరి ల్యాండ్ యూస్ మారకుండా చూడటం,నిషేధితపరిధిలో పనులు జరుగుతుంటే పంచ నామా నిర్వహించి పనులను ఆపే అధి కారం స్థానిక తహసిల్దార్ కు ఉం టుం ది. అయినా అధికారులు ఎవ్వ రూ పట్టించుకోకపోవడంతో బిల్డర్లు రెచ్చిపోతున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం కన్జర్వేషన్ జోన్ గా ప్రకటించిన ప్రాం తంలో ఎ లాంటి పాత మున్సిపల్ పర్మిషన్లు ఉన్నా పర్యావరణ పరిరక్షణ చట్టాల ముందు పాత పర్మిషన్లను రద్దు చేయా ల్సి ఉం టుంది. కానీ ఇక్కడ అధికారులు మా త్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

పరిమిత అనుమతులు మాత్రమే సాధ్యం

ఈ జోన్ లో కేవలం వ్యవసాయ అనుబంధ పనులు, ఫార్మ్ హౌస్, గ్రీన్ హౌస్, పౌల్ట్రీ, డైరీ ఫార్మ్, లేదా పర్యావరణహిత ప్రాజెక్టులకు మాత్రమే హెచ్ఎండి నిబంధన ప్రకారం పరిమితంగా అనుమతులు జారీ చేస్తుంది. అది కూడా కేవలం నిర్ణీత విస్తీర్ణంలో అతి తక్కువ ఎత్తు ఉన్న కట్టడాలకే పరిమితం. అయితే కేవలం రికార్డులలో మాత్రమే అది గ్రీన్ జోన్ గా కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో నిబంధనలను బూడిదలు పోసిన పన్నీరు చేస్తూ బహుళ అంతస్తులు లేస్తున్నాయి. కళ్ళముందే భారీ కట్టడాలు వెలుస్తున్న కనీసం నోటీసులు జారీ చేసే అధికారి కూడా లేకుండా పోయారు. దీని వెనక భారీ స్థాయిలో మామూళ్ల మాయాజాలం నడుస్తోంది. స్థానిక అధికారుల అండదండలతోనే ఈ కన్జర్వేషన్ భూముల కబ్జా దందా సాగుతోందని ఉన్నతాధికారులు, హైడ్రా బృందం తక్షణమే రంగంలోకి దిగి ఈ అక్రమ కట్టడాలను నిర్మాణ దశలోనే ఆపాలని స్థానికులు కోరుతున్నారు.

